Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

మంగళవారం, నవంబర్ 05, 2024 | సంపుటి - 20 | సంచిక 40 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల




హైదరాబాద్ : తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదలైంది. పాఠశాల విద్యాశాఖ ఈమేరకు నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. నవంబర్ 5 వ తేదీ నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించేందుకు అవకాశం కల్పించారు. వచ్చే ఏడాది జనవరి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహించనున్నారు.

విలేకరులు కావలెను

అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతున్న ది క్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును

రాజకీయ అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.

వివరాలకు సంప్రదించండి 6305584064

## సమగ్ర కుటుంబ సర్వేకు రంగం సిద్ధం

### సాయంత్రం వేళ టీచర్లకు బాధ్యతలు

### స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన ప్రభుత్వం

హైదరాబాద్ : తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వేకు రంగం సిద్ధమయ్యింది. రోజూ ట్వీట్ల మీద ట్వీట్లు వదులుతున్న బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ గతంలో చేపట్టిన సర్వేకు సంధించి ట్వీట్లు వదలడంలేదు. ప్రభుత్వం కూడా అది ఏమయ్యిందో చెప్పడం లేదు. మొత్తంగా కాంగ్రెస్ అనుకున్న విధంగా బిసి గణనతో పాటు కుటుంబ సర్వే గణన నవంబర్ 6 నుంచి తెలంగాణ వ్యాప్తంగా మొదలుకానుంది. అయితే ఈ సమగ్ర కుటుంబ సర్వే ఎవరు చేస్తారు, ఎలా చేస్తారు అనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతను ఇచ్చింది. స్కూలు టైమింగ్స్ పూర్తయ్యాక ఉపాధ్యాయులు రోజుకు 5 నుంచి 7 ఇళ్లల్లో సమగ్ర సర్వే చేపడాతరని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తెలిపారు. ప్రతి ఇంటి నుంచి వివరాలు సేకరించడం పై జిల్లాల కలెక్టర్లు, మంత్రులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఇప్పటికే దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణనను సమర్థవంతంగా నిర్వహించాలని భావిస్తోంది. దేశానికి ఆదర్శంగా తమసర్వే ఉంటుందని ప్రకటించారు. 2లో



## జార్ఖండ్‌లో హోరెత్తిన ప్రచారం



### ఆదివాసీల సంక్షేమానికి కట్టుడి ఉన్నాం

లాక్కున్న భూములను తిరిగి ఇచ్చే బాధ్యత మాదే

పదేళ్లలో 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం

జార్ఖండ్‌ను వ్యతిరేకించిన ఆర్జెడితో జెంఎంఎం పొత్తు

ఇక రాష్ట్రంలో అధికారం తమదే అన్న మోడీ

### ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని

ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రచారం హోరెత్తుతోంది. అధికార, విపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. తాజాగా ప్రధాని నరేంద్ర మోదీ చాయిబసలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొని విపక్షాలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. ఝార్ఖండ్‌లో కాంగ్రెస్, ఆర్జేడీ ఆదివాసీలపై అనాగరిక నేరాలకు పాల్పడ్డాయని ధ్వజమెత్తారు. ఆనాడు ఝార్ఖండ్ ఏర్పాటును ఆర్జేడీ వ్యతిరేకించిందన్న ప్రధాని.. ఇప్పుడు జేఎంఎం దాని ఒళ్లో కూర్చొందంటూ చురకలంటించారు. ఈ సారి రాష్ట్రంలో అత్యధిక సీట్లు గెలుచుకొని చరిత్ర లిఖిస్తామని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు.ఝార్ఖండ్‌లో భాజపా ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే చొరబాటుదారులను అడ్డుకొనేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. అక్రమంగా లాక్కున్న భూమిని తిరిగి ఆదివాసీ మహిళల పేర్లపై బదలాయించేలా చట్టాన్ని తీసుకొస్తామన్నారు.



రాంచీ : కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు రద్దు చేసి ఓటు బ్యాంకుకు అప్పగించేందుకు చూస్తోందని, ఓటు బ్యాంకు కోసం ఝార్ఖండ్ జనాభా మార్చే విషయంలో జేఎంఎం – కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నాయని ప్రధాని ఆరోపించారు. పేదల కష్టాలను దగ్గర నుంచి చూశానన్న మోదీ.. అందుకే పదేళ్లలో పేదల కోసం పథకాలు అమలు చేస్తున్నామ న్నారు. ఈ పథకాల ఫలితంగానే పదేళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు మాత్రం చాలా కాలంగా ఆదివాసీ సమాజాన్ని పేదరికంలోనే ఉంచాయని ఆక్షేపించారు. 2లో

## 8న యాదాద్రిలో సీఎం రేవంత్ పూజలు



### అదేరోజు మూసీ పరివాహకంలో పాదయాత్ర

హైదరాబాద్ : ఈ నెల 8న తన పుట్టినరోజు సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి యాదాద్రి క్షేత్రంలో పూజలు చేయనున్నారు. అదే రోజు మూసీ పరివాహక ప్రాంతాల్లో పాదయాత్ర చేసే అవకాశం ఉంది. భువనగిరి నుంచి వలిగొండ వైపు పాదయాత్ర చేయనున్నారని సమాచారం. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల పైపులైన్లకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. మూసీ కోసం పాదయాత్రచేస్తానన్న సిఎం రేవంత్ ఈ కార్యక్రమానికి శ్రీకారం 2లో

## ఈసీ కీలక నిర్ణయం

### 14 అసెంబ్లీ స్థానాల ఉపఎన్నికల తేదీల్లో మార్పు

న్యూఢిల్లీ : ఎన్నికల సంఘం కీలక నిర్ణయం ప్రకటించింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల పై కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 13వ తేదీన పలు అసెంబ్లీ స్థానాలకు జరగాల్సిన ఉప ఎన్నికల తేదీల్లో కీలక మార్పు చేసింది. మొత్తం మూడు రాష్ట్రాల్లోని పలు అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికలను వారం రోజులపాటూ వాయిదా వేసింది. కేరళ , పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో 14 అసెంబ్లీ స్థానాలకు 2లో

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్ : మెరుగైన ఫర్నిచర్, ల్యాబ్స్‌పై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. విద్యానగర్ జామై ఉస్మానియా పాఠశాలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బెంచీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రైవేటు బడులకు దీటుగా ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు పెరగాలన్నారు. 2లో

## ఏడాదికి ఇక మిగిలింది 35 రోజులే

### ప్రజాపాలనలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి

### రాహుల్ సమాధానం చెప్పాలన్న కెటిఆర్

### ట్విట్టర్ వేదికగా ప్రశ్నల సంధింపు



హైదరాబాద్ : అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. వంద రోజుల్లో ప్రతి గ్యారెంటీ నెరవేరుతందని చెప్పిన మోసగాళ్లకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయ్యిందని హెచ్చరించారు. ఇప్పటి వరకు 330 రోజులు ముగిశాయని, ఏడాది నిండడానికి ఇంకా 35 రోజులే మిగిలిందన్నారు. కాంగ్రెస్ హామీలపై ఢిల్లీ బాబు రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చెప్పిన హామీలన్నీ బూడిదలో పోసిన పన్నీరుగానే మిగిలాయని, చెప్పని మూసీలో లక్షల కోట్ల మూటలయ్యాయని మండి పడ్డారు. ఏడాది కాలమంతా అటెన్షన్ డైవర్షన్‌తో మూసీ సర్కార్ పబ్బం గడిపిందని విమర్శించారు. 2లో

## పెండింగ్ బిల్లుల కోసం చలో హైదరాబాద్

### ఎక్కడిక్కడే మాజీ సర్పంచ్‌ల అరెస్ట్

మద్దతుగా బిఆర్‌ఎస్ నేతల ఆందోళన

హరీష్ రావు తదితరుల అరెస్ట్

అరెస్టులను ఖండించిన కెటిఆర్ తదితరులు



హైదరాబాద్ : పెండింగ్ బిల్లులు విడుదల చేయాలంటూ తెలంగాణ లో మాజీ సర్పంచులు పోరుబాట పట్టారు. సీఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రం ఇచ్చేందుకు హైదరాబాద్ చేరుకుని ఓ హోటల్‌లో సమావేశమయ్యారు. అనంతరం హోటల్ బయటకు వచ్చిన వారిని పోలీసులు అరెస్టు చేశారు. ఛలో హైదరాబాద్‌కు పిలుపునిచ్చారు.మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టిన వారిని ఎక్కడికక్కడ పోలీసులు అరెస్ట్ చేశారు. తమ సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లి వినతి పత్రం ఇవ్వనున్నామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టులు చేసారు. హైదరాబాద్ బంజారా హిల్స్‌లోని ఓ హోటల్‌లో సమావేశమైన మాజీ సర్పంచులను అదుపులోకి తీసుకున్నారు. దీంతో రోడ్డుపై 2లో

## మాజీ సర్పంచ్‌ల అరెస్ట్ అప్రజాస్వామికం

### అరెస్టు్లు తీవ్రంగా ఖండించిన బండి సంజయ్



హైదరాబాద్ : పెండింగ్ బిల్లుల కోసం ఆందోళన చేపట్టిన మాజీ సర్పంచులను అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి రాగానే పెండింగ్ బిల్లులన్నీ చెల్లిస్తామని చెప్పిన కాంగ్రెస్ మాట తప్పిందని విమర్శించారు. సమస్యను పరిష్కరించకుండా పోలీసులతో ఆందోళనలను అణదొక్కాలని 2లో

## నేడే అమెరికా అధ్యక్ష ఎన్నికలు

ట్రంప్, కమలా హారిస్ మధ్య పోటాపోటీ

గెలుపోటములపై స్వల్ప తేడా అంటున్న విశ్లేషకులు

న్యూయార్క్ రాష్ట్రంలో బెంగాలీలోనూ బ్యాలెట్



# సమగ్ర కుటుంబ సర్వేకు రంగం సిద్ధం

ఇప్పటికే పలుమార్లు మంత్రులు, ఉన్నతాధికారులతో భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు. సమగ్ర ఇంటింటి సర్వే పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వరుస రివ్యూలు చేసారు. కులగణన కోసం స్కూల్ టైమింగ్ ముగిసిన తరువాత ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్లను భట్టి విక్రమార్క ఆదేశించారు. పాఠశాల సమయం ముగిసిన తరువాత ఒక్కో ఉపాధ్యాయుడు రోజుకు 5 నుంచి 7 ఇళ్లలో వివరాలను సేకరించేలా ప్లాన్ చేయాలని సూచించారు. వారి విధులకు భంగం వాటిల్లకుండా, పిల్లలపై ప్రభావం పడకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. సమగ్ర సర్వేలో పాల్గొనే ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లకు తగిన వేతనం ఇస్తామన్నారు. వారు ప్రజల ఇంటికి వెళ్లి అడగాల్సిన 50 ప్రశ్నలపై అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా సూపర్ వైజర్లతో రివ్యూ మీటింగ్ నిర్వహించి తగిన సూచనలు చేయాలన్నారు. ఇవన్నీ ప్రాతిపదికన నవంబర్ 6 నుంచి తెలంగాణ వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే మొదలవుతుంది. గతంలో కేసీఆర్ హయాంలో తెలంగాణలో సమగ్ర కుటుంబసర్వే నిర్వహించారు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ, కామారెడ్డిలో ఇచ్చిన డిక్లరేషన్ ప్రకారం ఇంటింటి సర్వే చేపడుతోందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఒక్కో ఇంటికి వెళ్లి దాదాపు 50 ప్రశ్నలు అడిగి పూర్తి వివరాలు సేకరిస్తారు. దీన్ని సమగ్ర, సామాజిక, ఆర్థిక సర్వేగా పేర్కొంటున్నారు. క్షేత్రస్థాయిలో రెండు నుంచి మూడు వారాల్లో సర్వే పూర్తి చేస్తారు. ఆ వివరాలు వారం నుంచి పది రోజుల్లో కంప్యూటరీకరణ చేయనున్నారు.

## జార్ఖండ్‌లో హోరెత్తిన ప్రచారం

ఝార్ఖండ్‌లో పేదరిక నిర్మూలనకు భాజపా కట్టుబడి ఉందన్నారు. ఎన్డీయే కూటమి ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం రాష్ట్రంలోని ఛాయ్‌బస పట్టణంలో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తనకు ఇది రెండవ ర్యాలీయే అయినప్పటికీ గెలుపుపై ఇప్పటికే నమ్మకం కుదిరిందని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారం కోసం తొలిసారి ఇక్కడి వచ్చాను. ఇది నాకు రెండవ ఎన్నికల ర్యాలీ. ఈ రెండు ర్యాలీలు చూసిన తర్వాత.. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా సగాని కంటే ఎక్కువ సీట్లను బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి గెలుచు కుంటుందని నేను నమ్మకంతో చెప్పగలను అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. గిరిజన సోదర, సోదరీమణుల ఆకాంక్షలకు అనుగుణంగా బీజేపీ ఏవిధంగా పనిచేస్తోందో మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇక కేంద్రంలో బీజేపీ తొలిసారి ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు గిరిజన సమాజం కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని ప్రస్తావించారు. గిరిజన అక్కచెల్లెళ్లు, అన్నదమ్ముళ్ల ఆత్మ గౌరవమే బీజేపీకి అత్యంత ముఖ్యమైనదని మోదీ అన్నారు. అందుకే తొలిసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు గిరిజనుల కోసం రాష్ట్రాన్ని ఇచ్చామని అన్నారు. ఢిల్లీ నుంచి పని చేసే అవకాశం అటల్ బిహారీ వాజ్‌పేయికి దక్కిందని, ఆయన హయాంలోనే గిరిజన రాష్ట్రాలు ఏర్పడ్డాయని మోదీ గుర్తుచేశారు. ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ వాజ్‌పేయి హయాంలోనే ఏర్పాటు అయ్యాయని మోదీ చెప్పారు. ఇక రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సమస్యల పరిష్కారంపై దృష్టిసారిస్తామని మోదీ హామీ ఇచ్చారు. ధరలు తగ్గించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇక చట్టవిరుద్ధంగా గిరిజన కూతుళ్ల నుంచి గుంజుకున్న భూములను వెనక్కి ఇప్పిస్తామని మోదీ హామీ ఇచ్చారు. జార్ఖండ్ రాష్ట్ర గుర్తింపును మసక బార్చుతున్నారని జేఎంఎం–కాంగ్రెస్–ఆర్జేడీ కూటమిపై మోదీ తీవ్ర విమర్శలు గుప్పించారు. జార్ఖండ్ గుర్తింపు మార్చివేసే కుట్ర జరుగుతోందని మోదీ అన్నారు. రాష్ట్రంలో చొరబాటుదారులకు జేఎంఎం–కాంగ్రెస్– ఆర్జేడీ మద్దతిస్తున్నాయని అన్నారు. చొరబాటుదారులే వారి అతిపెద్ద ఓటు బ్యాంక్. జేఎంఎం, కాంగ్రెస్ పార్టీలు చొరబాటుదారుల కోసం ఫేక్ సర్టిఫికేట్లు తయారు చేస్తున్నాయి. గిరిజన ఆడబిడ్డలను చొరబాటుదారులు టార్గెట్‌గా చేసుకుంటున్నారు. ఆడ కూతుళ్ల నోటి కాడా కూడు, భూమి లాక్కుంటున్నారు. అంతేకాదు జేఎంఎం, కాంగ్రెస్ కూటమి స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీలను మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్లను ప్రకటిస్తున్నాయి. ఈ విద్యా సంస్థల్లో దళితులు, గిరిజనులు, ఓబీసీల రిజర్వేషన్లకు ముగింపు పలుకుతున్నాయని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే సీతా సోరెన్‌ను అవమానించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ దేశంలోని మహిళలను కించపరిచిందన్నారు. జేఎంఎం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం యువతను రిక్రూట్‌మెంట్ మాఫియాకు అప్పగించి.. పేపర్ లీక్‌లతో వారి భవిష్యత్తు నాశనం చేస్తోందని మోదీ మండిపడ్డారు. ఆదివాసీల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని కూడా కాంగ్రెస్ ఆలోచించలేదని.. ఈ పని ఎన్డీయే చేసిందన్నారు.

## 24 గంటల కరెంట్ ఘనత కెసిఆర్‌దే

**తప్పుదోవ పట్టించేలా కాంగ్రెస్ ప్రచారం**

**మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు**

హైదరాబాద్ : 24 గంటల కరెంటు విషయంలో దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్న జాతీయ కాంగ్రెస్ వైఖరిపై సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నవ్విపోదురు గాక, నాకేం సిగ్గు అన్నట్టుంది కాంగ్రెస్ పార్టీ తీరు ఉన్నదని ఎద్దేవా చేశారు. దేశంలో రైతులకు 24 గంటల ఉచిత కరెంటును అందించిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణను నిలిపింది బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ అని చెప్పారు. 2018, జనవరి 1 నుంచే రాష్ట్రంలో అన్నదాతలకు 24 గంటల ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. కానీ, ఆ ఘనత కూడా తమదేనంటూ ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని విమర్శిచారు. గతంలో రైతులకు 24 గంటల ఉచిత కరెంటు దండగ అని, మూడు గంటల కరెంటు సరిపోతుందని రైతు వ్యతిరేక వైఖరిని ప్రకటించిన చరిత్ర రేవంత్ రెడ్డిది, కాంగ్రెస్ పార్టీదని మండిపడ్డారు. ఇప్పుడేమో ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో ఓట్ల కోసం కేసీఆర్ అందించిన 24 గంటల ఉచిత కరెంటు ఘనతను తమ ఖాతాలో వేసుకుంటూ దేశవ్యాప్తంగా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు విమర్శించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సాధించిన అభివృద్ధిని చూపించుకునే ముఖం లేక, తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ సాధించిన అభివృద్ధిని చూపించి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరికి, మోసపూరిత విధానానికి మరో నిదర్శనమని చెప్పారు.

## యాప్ ద్వారా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక

**అర్హులైన పేదలందరికీ ఇళ్ల నిర్మాణం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**

ఖమ్మం : ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రత్యేక యాప్‌ను రూపొందించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పార్టీలకు, కులాలకు అతీతంగా గ్రామ సభలు పెట్టి అర్హులైన పేదలకు ఇళ్లు నిర్మించే కార్యక్రమం చేపట్టామని అన్నారు.మరో రెండు రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల పక్రియ మొదలవుతుందని చెప్పారు. ఖమ్మం రూరల్ మండలం దానావాయిగూడెంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ... ఈయాప్ ద్వారా ఇళ్ల నిర్మాణం పరిశీలన జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం కోసం రూరల్‌లో రూ.71 వేలు , అర్బన్‌లో లక్షా యాభై వేలు రూపాయలు ఇస్తుందని తెలిపారు. మిగిలిన డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం భరించి పేదవారి చిరకాల స్వప్నం నెరవేరుస్తుందని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో పింక్ కలర్ చొక్కా వేసుకున్న వారికే స్కీంలు ఇచ్చారని.. వారు ఇంకా అదే భ్రమలో ఉన్నారని విమర్శించారు. గ్రామ సభలు పెట్టి మంత్రుల ద్వారా ఇళ్లను అప్రూవ్ చేస్తామని అన్నారు. ఈ ప్రభుత్వానికి పేదవారికి అండగా ఉండాలనే ఆలోచన ఉందని స్పష్టం చేశారు. అర్హులైన వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఇళ్లు ఇస్తామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో లక్షా యాభై వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టామని బీఆర్ఎస్ నేతలు చెప్పారని అన్నారు. కేవలం 91 వేల ఇళ్లు మాత్రమే కట్టి అందులో మౌలిక వసతులు కల్పించలేదని ధ్వజమెత్తారు. తెలంగాణలో 63 వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు వివిధ దశల్లో నిలిచి పోయాయని.. వాటిని కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు.



## ఈసీ కీలక నిర్ణయం

నవంబర్ 13న ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఈసీ గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఆరోజున పలు మతపరమైన కార్యక్రమాల కారణంగా బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీ, ఆర్జేడీ సహా పలు రాజకీయ పార్టీలు పోలింగ్‌ను వాయిదా వేయాలని ఈసీని కోరాయి. సాంస్కృతిక, మతపరమైన కార్యక్రమాల కారణంగా ఓటింగ్ శాతం తగ్గే అవకాశం ఉందని రాజకీయ పార్టీలు ఈసీ దృష్టికి తీసుకెళ్లాయి. వారి అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈసీ ప్రకటించింది. నవంబర్ 13న జరగాల్సిన ఉప ఎన్నికల పోలింగ్‌ను నవంబర్ 20కి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది. ప్రభావితమైన 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కేరళలోని పాలక్కాడ్, పంజాబ్‌లోని డేరా బాబా నానక్, చబ్బేవాల్, గిద్దర్ బాహా, బర్నాల్, యూపీలోని ఖైర్, మీరాపూర్, కుందర్కి, ఘజియాబాద్, కర్హాల్, సిషామౌ, ఫుల్‌పూర్, కతేహరి, మజావాన్ ఉన్నాయి. అయితే, ఆయా నియోజకవర్గాల్లో ఓట్ల లెక్కింపులో మాత్రం ఎలాంటి మార్పూ చేయలేదు.

## నేడే అమెరికా అధ్యక్ష ఎన్నికలు

న్యూయార్క్ : ఇప్పుడు అందరి దృష్టి అమెరికా అధ్యక్ష ఎన్నికలపైనే ఉంది. నవంబర్ 5న అంటే మంగళవారమే ఓటింగ్ జరుగగనుంది. అధ్యక్ష ఎన్నికలు తుది దశకు చేరుకోగానే ఇప్పుడు అందరి దృష్టి స్వింగ్ స్టేట్స్ పైనే ఉన్నాయి. అమెరికా ఎన్నికల ఫలితాలను మూడు రకాల రాష్ట్రాలు నిర్ణయిస్తాయి. వీటిని రెడ్, బ్లూ, స్వింగ్ స్టేట్స్ అంటారు. 1980 నుంచి రిపబ్లికన్స్ విజయం సాధిస్తున్న వాటిని రెడ్ స్టేట్స్ అంటారు. అలాగే 1992 నుంచి డెమోక్రాట్లకు అనుకూలంగా ఉన్న రాష్ట్రాలను బ్లూ స్టేట్స్ అంటారు. ఇక స్వింగ్ స్టేట్స్ లో రెండు పార్టీల మధ్య గెలుపోటములు దోబూచులాడుతాయని భావిస్తారు. ఈసారి ఎవరు గెలిచినా స్వల్ప మెజారిటీతోనే గెలువనున్నారు. ఎందుకంటే పోటీ చాలా తీవ్రంగా ఉన్నది. రాయిటర్స్, ఐపిఎస్ఓఎస్ పోల్ గత వారం అక్టోబర్ 29న ప్రచురించిన దాని ప్రకారం కమలా హారిస్ కే ఆధిక్యత ఉంది. సింగిల్ పర్సంటేజ్ ఆధిక్యతతో డెమోక్రట్లు ఉన్నారు. డెమోక్రాట్లు 44 శాతం, రిపబ్లికన్లు 43 శాతం మేరకు ఓట్లు పొందనున్నారని అంచనా. ఓ సర్వే ప్రకారం స్వింగ్ స్టేట్స్ అరిజోనా, జార్జియా, మిచిగాన్, నెవడా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్ లలో రిపబ్లికన్ నామినికే మొగ్గు ఉంది. అమెరికాలో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త నేట్ సిల్వర్ తాజాగా తన అంచనాలను వెల్లడించారు. ట్రంప్–హారిస్‌ల మధ్య హోరాహోరీ పోరు తప్పదన్నారు. అయితే కొంచెం మొగ్గు మాత్రం రిపబ్లికన్ల వైపే ఉందని చెప్పారు. ఈమేరకు న్యూయార్క్ పోస్టు కథనం ప్రచురించింది. సిల్వర్ మోడల్ అంచనాల ప్రకారం ట్రంప్‌నకు ఎలక్టోరల్ కాలేజ్‌లో 51.5 శాతం ఓట్లు లభించే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. హారిస్ వైపు 48.1శాతం మంది మొగ్గు చూపుతున్నారన్నారు. ఈసందర్భంగా నేట్ సిల్వర్ మాట్లాడుతూ.. న్యూయార్క్ టైమ్స్ స్వింగ్ స్టేట్స్ పోల్స్ హారిస్‌కు సానుకూలంగా ఉన్నా.. అద్భుతంగా మాత్రం లేవు. అలానే మార్నింగ్ కన్‌స్టలెంట్‌వి ట్రంప్‌నకు మంచిగానే ఉన్నా.. అమోఘంగా లేవు. ఇది పూర్తిగా హోరాహోరీ పోరే అని విశ్లేషించారు. రిపబ్లికన్లకు పట్టున్న అయోవాలో ట్రంప్ వెనుకంజలో ఉన్నారంటూ సె÷–జలెర్ సర్వే శనివారం ప్రకటించడాన్ని నేట్ సిల్వర్ ప్రస్తావించారు. ఆ ఒక్క రాష్ట్రంతో అధ్యక్ష పదవి వచ్చే అవకాశం లేదన్నారు. ఆదివారం ఉదయం వరకు సిల్వర్ తాను చేపట్టిన నేషనల్ పోలింగ్ యావరేజ్‌ను విడుదల చేశారు. దీనిలో దేశవ్యాప్తంగా చూసుకొంటే హారిస్‌కు 48.5శాతం ఓట్లు రాగా.. ట్రంప్‌నకు 47.6శాతం ఓట్లు లభించాయి. కానీ, స్వింగ్‌స్టేట్స్ అయిన నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, నెవడా, జార్జియా, అరిజోనాల్లో ట్రంప్ స్వల్ప ఆధిక్యంలో ఉన్నట్లు పేర్కొన్నారు. హారిస్‌కు మిషిగన్, విస్కాన్సిన్‌లో ఆధిక్యం చూపుతు న్నట్లు పేర్కొన్నారు. ఇకపోతే అమెరికా అధ్యక్ష ఎన్నికలను ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. ఇప్పటికే ముందస్తు ఓటింగ్ మొదలుకాగా.. నవంబర్ 5న పోలింగ్ జరగనుంది. ఓటర్లకు సౌలభ్యంగా ఉండేందుకు ఆయా రాష్ట్రాలు వివిధ భాషల్లో బ్యాలెట్‌లను అందుబాటులో ఉంచుతున్నాయి. ఈ క్రమంలో న్యూయార్క్ రాష్ట్రం ఇంగ్లిష్‌కు అదనంగా మరో ఐదు భాషల్లో వీటిని ముద్రించగా.. అందులో భారతీయ భాష 'బెంగాలీ' ఉండటం విశేషం. ఎన్నికల పక్రియలో ఇంగ్లిష్ కాకుండా మరో నాలుగు భాషలకు చోటు కల్పించారు. చైనీస్, స్పానిష్, కొరియన్, బెంగాలీ భాషల్లో బ్యాలెట్ అందుబాటులో ఉందని న్యూయార్క్ రాష్ట్ర ఎన్నికల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మైఖేల్ జే రియాన్ పేర్కొన్నారు. ఇక్కడ స్థిరపడిన వారికి ఇంగ్లిష్ తెలిసినప్పటికీ మాతృ భాషలో అందుబాటులో ఉండటం ఆయా ప్రాంతాల వారికి సంతోషకర అంశమన్నారు. అయితే, భారత్‌లో అనేక భాషలున్నప్పటికీ గతంలో కోర్టులో వేసిన ఓ దావా వల్ల ఎన్నికల పక్రియలో బెంగాలీకి చోటు లభించింది. ఎన్నికల నిర్వహణలో అనేక దేశాలు ఏకీకృత వ్యవస్థను అనుసరిస్తున్నప్పటికీ అమెరికా మాత్రం ఇందుకు భిన్నం. ప్రచార చట్టాలను ఫెడరల్ ఎలక్షన్ కమిషన్ పర్యవేక్షిస్తుండగా.. ఎన్నికల పక్రియను మాత్రం ఆయా రాష్ట్రాలు చూసుకుంటాయి. బ్యాలెట్ పేపర్ల ముద్రణ, పోలింగ్ సమయం, కౌంటింగ్ పక్రియకు ఆయా రాష్ట్రాలు ప్రత్యేక నిబంధనలను పాటిస్తాయి.

## పెండింగ్ బిల్లుల కోసం చలో హైదరాబాద్

బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండి మధుసూదన్ రెడ్డి, రేపాక నాగయ్య, గుర్రాలదండి ఆంజనేయులు, దుంప ఆంజనేయులుతోపాటు పలువురు మాజీ సర్పంచులను అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా ధరాకు మద్దుతగా వచ్చిన మాజీ మంత్రి హరీశ్ రావును అరెస్ట్ చేశారు పోలీసులు. మాజీ సర్పంచులకు మద్దతుగా తిరుమలగిరి పీఎస్ ముందు రోడ్డుపైన హరీశ్ రావుతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు మండలి ప్రతిపక్ష నేత మధుసూధనాచారి, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ సంజయ్ తోపాటు పలువురు నిరసనకు దిగారు. దీంతో పోలీసులు వాళ్లను పీఎస్ కు తరలించారు.పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ ఛలో హైదరాబాద్‌కు మాజీ సర్పంచ్ లు పిలుపునిచ్చారు. అయితే హైదరాబాద్ కు వెళ్లకుండా మాజీ సర్పంచ్ లను ముందస్తుగా అరెస్ట్ చేశారు పోలీసులు . జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న పలువురు మాజీ సర్పంచులను అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్లకు తరలించారు. మాజీ సర్పంచుల అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సీఎంను కలిసేందుకు వచ్చిన వారిని అడ్డుకోవడం అప్రజాస్వామికమన్నారు. గ్రామాభివృద్ధి కోసం ఖర్చు చేసిన డబ్బు ఇవ్వాలని కోరితే అరెస్టులు చేస్తారా అని ప్రశ్నించారు. వారంతా అప్పులు తెచ్చి, ఆస్తులు అమ్మి, భార్యాపిల్లల బంగారం తాకట్టు పెట్టారన్నారు. ప్రజాపాలన అంటే ఊరికి సేవ చేసిన మాజీ సర్పంచులను అరెస్టు చేయడమేనా?అని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తారు.. సర్పంచులకు చెల్లించరా? అని నిలదీశారు. మాజీ సర్పంచులను వెంటనే విడుదల చేయాలని.. బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ పోరుబాటకు పిలుపునిచ్చిన మాజీ సర్పంచ్‌లను రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో మాజీ మంత్రి పోస్టు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని హైదరాబాద్‌కు వస్తే వారిని అడ్డుకోవడం, అక్రమంగా నిర్బంధించడం అప్రజాస్వామికమన్నారు. అప్పులు తెచ్చి, ఆస్తులు అమ్మి, భార్యా పిల్లల మీద ఉన్న బంగారం కుదువ పెట్టి గ్రామ అభివృద్ధి కోసం చేసిన డబ్బులు ఇవ్వాలంటే ప్రభుత్వం అరెస్టులు చేస్తోందని మండిపడ్డారు.ప్రజాపాలన అంటే ఊరికి సేవ చేసిన సర్పంచ్‌లను అరెస్టులు చేయడమేనా అని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ, చిన్న పనులు చేసిన మాజీ సర్పంచ్‌లకు మాత్రం బిల్లులు చెల్లించక పోవడంలో ఆంతర్యం ఏమిటని నిలదీశారు. అక్రమంగా నిర్బంధించిన, అరెస్టులు చేసిన మాజీ సర్పంచ్‌లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ బిల్లులను తక్షణం చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని హరీష్‌రావు ఎక్స్‌లో పోస్టు చేశారు. పెండింగ్ బిల్లుల కోసం మాజీ సర్పంచులు ఏడాదిగా తిరుగుతున్నారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. వారి కుటుంబాలను రోడ్డున పడేయడం దారుణమని పేర్కొన్నారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న వారిని ఎందుకు అరెస్టు చేస్తున్నారని ప్రశ్నించారు. పల్లె ప్రగతి పేరుతో తాము చేపట్టిన కార్యక్రమానికి తూట్లు పొడిచారని కేటీఆర్ ఆరోపించారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలన్న మాజీ సర్పంచులను అరెస్టు చేయడాన్ని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఖండించారు. ప్రజాపాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్, రేవంత్ సర్కార్ ఉదయం 4 గంటలకే వారిని అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లలో బందించడం హేయమైన చర్య అన్నారు. అప్పులు తెచ్చి చేసిన పనులకు బిల్లులు అడిగితే అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు చేసిన పనులకే డబ్బులు ఇవ్వమంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఇంత కోపమొచ్చిదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌కు మాజీ సర్పంచులంటే ఎందుకింత కోమని విమర్శించారు. చిన్న కాంట్రాక్టర్లకు చెల్లించేందుకు డబ్బులు ఉండవు కానీ, బడా కాట్రాక్టులకు కమిషన్ల కోసం బిల్లులు చెల్లించేందుకు డబ్బులు ఉంటాయన్నారు. సర్పంచ్‌లకు బిల్లులు చెల్లించడానికి డబ్బులు లేవు కానీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాజగోపాల్ రెడ్డిలకు ఇవ్వడానికి, రూ.లక్షన్నర కోట్లతో మూసీ ప్రాజెక్ట్ చేపట్టడానికి రేవంత్ రెడ్డి దగ్గర డబ్బు ఉందని మండిపడ్డారు. పది నెలలుగా అడుగుతున్నా బిల్లులు చెల్లించకుండా సర్పంచ్‌లను ప్రభుత్వం వేధిస్తున్నదని చెప్పారు. ఇప్పటికే గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడింది, పారిశుద్ధ్యం పడకేసిందని విమర్శించారు. మాజీ సర్పంచ్‌ల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ చేసిన మాజీ సర్పంచ్‌లను బేషరతుగా విడుదల చేయాలన్నారు.

## తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల

పూర్తి వివరాల కోసం రేపటి నుంచి వెబ్‌సైట్‌లో సంప్రదించవచ్చు. కాగా, ఈ ఏడాది మే 20వ తేదీ నుంచి జూన్ 2వ వరకు ఆన్‌లైన్‌లో టెట్ పరీక్షలు నిర్వహించి ఇప్పటికే ఫలితాలు విడుదల చేసిన సంగతి తెలిసిందే. కాగా ఈ ఏడాది ఇది రెండో నోటిఫికేషన్ కావడం గమనార్హం.

## 8న యాదాద్రిలో సిఎం రేవంత్ పూజలు

చుట్టబోతున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల పైపులైన్లకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని రైతులు, ప్రజలను కలిసి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకోనున్నారు. సీఎం పర్యటన క్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హెలిప్యాడ్, ఆలయ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని నిర్దేశించారు. అటు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ నేతలు సమావేశమయ్యారు. ఆయనతో ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు చర్చించారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

సర్కారు బడుల అభివృద్ధికి సమాజమంతా బాధ్యత తీసుకోవాలని సూచించారు. కర్నాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యం కనిపిస్తోందన్నారు దివాళకోరు, దగాకోరు రాజకీయాలు చేయడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందన్నారు. అమలు కానీ హామీలు ఇవ్వడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని కిషన్ రెడ్డి చురకలంటించారు. ఇచ్చిన హామీలకే గతిలేదని, కొత్తగా మళ్లీ హామీలిస్తున్నారన్నారు. కర్నాటకలో హామీలు అమలు చేయలేక చేతులెత్తేశారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో అనేక వాగ్దానాలతో కాంగ్రెస్ అధికారులోకి వచ్చిందని దుయ్యబట్టారు. డిక్లరేషన్, గ్యారంటీల పేరుతో గారడీ చేశారని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు.

## మాజీ సర్పంచ్‌ల అరెస్ట్ అప్రజాస్వామికం

చూడటం అవివేకమన్నారు. అరెస్ట్ చేసిన సర్పంచ్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచ్‌లు అప్పుల పాలవడానికి కారకులు భారాస, కాంగ్రెస్ పార్టీలేనన్నారు. అధికారంలోకి రాగానే పెండింగ్ బిల్లులన్నీ చెల్లిస్తామని చెప్పిన కాంగ్రెస్.. మాట తప్పిందని విమర్శించారు. ఏడాది కాలంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఇవ్వాలని విన్నవించినా చెల్లించకపోవడం సిగ్గుచేటన్నారు. సమస్యను పరిష్కరించకుండా పోలీసులతో అణగదొక్కాలని చూస్తారా? అని మండిపడ్డారు. కాంగ్రెస్, భారాస పార్టీలకు మాజీ సర్పంచ్ కుంటుంబాల ఉసురు తగులుతుందన్నారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లయిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. యూఎస్‌కు చెందిన 'ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ భాజపా' ఎన్ఆర్ఐ నేతలతో ఆయన దృశ్యమాధ్యమం ద్వారా సమావేశమయ్యారు. అతి తక్కువ కాలంలో కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత నెలకొందని, రాష్ట్రంలో సీఎం హామీలకు విలువ లేకుండా పోయిందన్నారు. దక్షిణాదికి అన్యాయం పేరుతో ఆ పార్టీ దుష్ప్రచారం చేస్తోందని, మీడియా ప్రచారం తప్ప ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. భారాస పనైపోయిందని, ఆ పార్టీలో క్యాడర్ లేరన్నారు. ఆ పార్టీలో కొంతమంది నేతలు అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. 2028 ఎన్నికల్లో తెలంగాణలో భాజపా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఆదాయం కోసం కాకుండా ఆలయాల్లో ప్రజలకు సేవలందిస్తామని, హిందూ ధర్మం, ప్రజల ఆలోచనలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. కనీసం ఐదుగురు విదేశీయులను భారత్‌లో పర్యటించేలా కృషి చేయాలని ఎన్నారైలకు ఆయన సూచించారు. దేశాభివృద్ధి కోసం తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని కోరారు.

## ఏడాదికి ఇక మిగిలింది 35 రోజులే

ఈ ప్రజా పాలనలో ధర్నాలు, రాస్తారోకోలు తప్ప చెప్పుకోవడానికి ఏమున్నదని ప్రశ్నించారు. వంద రోజుల్లో నెరవేరుతుంది ప్రతి గారంటీ' అని చెప్పిన మోసగాళ్లకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయ్యిందంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు. మూడు వందల ముప్పై రోజులు ముగిసింది, ఏడాది నిండడానికి 35 రోజులే మిగిలింది! ఏడాదికి 35 రోజులు మాత్రమే మిగిలింది–2 లక్షల జాబ్ లు ఎక్కడ అంటున్నారు నిరుద్యోగులు. ఎకరాకు రూ.15000 రైతు భరోసా ఏమైంది అంటున్నారు రైతన్నలు. పెంచిన రూ.4,000 పెన్షన్ ఎక్కడంటున్నారు అవ్వ తాతలు, నెల నెల ఇస్తామన్న రూ.2500 ఎక్కడబోయాయి అంటున్నారు అడబిడ్డలు. చి ఇస్తామన్న రూ.6,000 పెన్షన్ ఎక్కడని నిలదీస్తున్నారు దివ్యంగా అన్నలు,అక్కలు. ఉద్యోగులు మా పీఆర్సీ ఎక్కడ, మా డీఏలు ఎక్కడని సమ్మెలకు సై అంటున్నారు. కౌలు రైతులు రూ.15000 ఎక్కడ, రైతు కూలీలు రూ.12000 ఎక్కడ అంటున్నారు. తులం బంగారం ఎక్కడా అంటున్నారు మా బంగారు తల్లులు. చెప్పిన హామీలన్నీ బూడిదలో పన్నీరయ్యే ? చెప్పని మూసీలో లక్షల కోట్ల మూటలాయే. ఏముంది ఈ ప్రజా పాలనలో గర్వకారణం ధర్నాలు,రాస్తారోకోలు తప్ప?జవాబు చెప్తావా ఢిల్లీ బాబు రాహుల్ గాంధీ?' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# విద్యార్థుల సమస్యలు పట్టించుకోని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- ప్రభుత్వాలు మారిన తీరని విద్యార్థుల ఘోస - నూతన జాతీయ విద్యావిధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీ లో తీర్మానం చేయాలి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో నూతన జాతీయ విద్య విధానం అమలు చేయబోమని ప్రకటిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీ లో తీర్మానం చేయాలని,రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఫల్యం చెందారు. అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్న విద్యావ్యవస్థలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా తయారయ్యింది. విద్యాశాఖ తనవద్దే ఉంచుకొని కనీసం ఇంతవరకు సమీక్ష కూడా నిర్వహించని పరిస్థితిలో ముఖ్యమంత్రి ఉన్నారని పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం రోజున ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కౌన్సిల్ సమావేశం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్నకొండ సాయి ఆజాద్ అధ్యక్షతన వహించగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా నిర్మాణ బాధ్యులు తాండ్ర సదానందం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనాడు పీసీసీ అధ్యక్షుని హెూదాలో చెప్పిన మాటలకు నేడు ముఖ్యమంత్రిగా చేస్తున్న విధానాలకు పొంతన లేదని, గడిచిన పది సంవత్సరాల కాలంలో గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించారు. వారి వైఖరి కారణంగా విద్యార్థి, యువత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవచ్చు అనే భావనతో కాంగ్రెస్ గెలుపు కోసం పని చేసారు, కానీ నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత పాలకులవలె వ్యవహరిస్తున్నారు. విద్యకు బడ్జెట్ లో 15 శాతం నిధులు ఇస్తామని చెప్పి 7 శాతం నిధులే ఇచ్చారని, ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు లేక, చాల పాఠశాలలు మూత్రశాలలు,మరుగుదొడ్లు కూడా సక్రమంగా లేని పరిస్థితిలో ఉన్నాయి. వర్షాలు పడితే కూలిపోయే శిథిలావస్థలో ఉన్నాయి. సాంఘిక, సంక్షేమ, గురుకులాల ఉన్న విద్యార్థులు సమస్యలు వర్ణనాతీతం. ఇటీవలి కాలంలో విద్యార్థులే స్వచ్ఛందంగా ధర్నాలు, నిరసనలు తెలియజేసారు. అయిన కూడా అధికారుల్లో చలనం లేదు.పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తమ కోర్సులు పూర్తయిన ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు వెళ్లాలన్న కళాశాలల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారు. స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్సమెంట్ నిధులపై ఆధారపడి నడిచే కళాశాలల యాజమాన్యాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యార్థుల బడ్జెట్లో కూడా విశ్వవిద్యాలయాలకు సరిపడా నిధులు కేటయించకుండా , టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తున్నరన్నారు.బాసర ట్రిపుల్ ఐటీ సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న కనీసం విద్యార్థుల సమస్యలు పట్టించుకునే పరిస్థితిలో అధికారులు లేరు. స్వయంగా గత ప్రభుత్వంలో విద్యార్థులు

ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులను కలవడానికి అనాడు వెళ్లారు.కానీ నేడు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారు. కావున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగంపై వెంటనే సమీక్ష నిర్వహించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి.లేని యెడల విద్యార్థులను సమీకరించి సమస్యల పరిష్కారానికై ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం, ఆఫీస్ బేరర్స్ మాతంగి సాగర్, శివరామకృష్ణ, శ్రీ వర్ధన్,అభిరామ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### రైతుల వద్ధ నుంచి మద్దతు ధర పై పూర్తిస్థాయిలో

# ధాన్యం కొనుగోలు : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-ధాన్యం తరలింపుకు ఇబ్బందులు లేకుండా వాహనాలు సిద్ధం చేయాలి

- ధర్మారం మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్)** కొనుగోలు కేంద్రాల వద్దకు వచ్చే రైతుల వద్ద నుంచి నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ధర్మారం మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో విస్తృతంగా పర్యటించారు. ధర్మారం మండలం దొంగతుర్తి , ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డు, మల్లాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేసి అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ఇంచార్జి అధికారులు రైతుల వద్ద నుంచి నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర పై వేగవంతంగా కొనుగోలు చేసే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.వ్యవసాయ అధికారులు కోతల సమయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, హార్వెస్టర్ల వినియోగంలో పాటించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలు విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వెంటనే సంబంధిత మిల్లులకు లేదా గోదాములకు తరలించాలని, ధాన్యం తరలింపులో ఎక్కడ వాహనాల కొరత రాకుండా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీమాల ,కొనుగోలు కేంద్రాల ఇంచార్జి లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలులో జాప్యం ఎందుకు...



**కరీంనగర్ టౌన్, నవంబర్4(ది క్రైమ్ న్యూస్):** రైతుల పంటను తక్షణమే కొనుగోలు చేయాలని, అన్ని రకాల సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో మానకొండూర్ ఎమ్మార్వో రాజేశ్వరి కి వినతిపత్రాన్ని అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి రంగు భాస్కరాచారి హాజరై మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లో రైతులు పంట కొనుగోలు కేంద్రాలు తీసుకువచ్చి కొనే దిక్కు లేకుండా పోయిందని, పలు గ్రామాల్లో ఇప్పటికి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదని, కొనుగోలు కేంద్రాల్లో వరి కుప్పలను పోసుకొని రైతులు రోజుల తరబడి పంట కొనుగోలు కోసం ఎదురుచూస్తున్న దయనీయ పరిస్థితి ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని వడ్ల కొనుగోలును ప్రారంభించి క్వింటాలకు 500 ధర బోనస్ ను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి తిరుపతిరాజు,అప్పని తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శులు సోన్నకుల శ్రీనివాస్, కంది రాజిరెడ్డి, కత్తి ప్రభాకర్ గౌడ్, సీనియర్ నాయకులు బొగ్గుల రమేష్, మండల ఉపాధ్యక్షులు ఎదలాపురం అశ్విన్ తేజ, శీలం కుమార్ యాదవ్, కోశాధికారి మీసా రమణయ్య, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి గాడిచర్ల భూమయ్య, ఈస్ట్ జోన్ కిసాన్ మోర్చా అధ్యక్షులు మాచర్ల కోటేశ్వర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు భాషబోయిన ప్రదీప్ యాదవ్, రేణికుంట అరవింద్ పాల్గొన్నారు.

### ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి

# అధిక ప్రాధాన్యత కల్పించాలి

## అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి, నవంబర్ -04: ( ది క్రైమ్ న్యూస్ )** ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ మండలం నీరుకుల గ్రామానికి చెందిన ఎర్రబెల్లి రాజేశ్వరరావు సర్వే నెంబర్ 331 బి,సి లో ఉన్న సుమారు నాలుగు ఎకరాల వ్యవసాయం చేసుకుని జీవిస్తున్నానని, మానేరు చెక్ డాం వల్ల తన పొలంలోకి నీళ్లు వస్తున్నాయని, తన భూమికి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం ఇప్పించి తగిన న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి నీటిపారుదల శాఖ ఈఈ రాస్తూ పరిశీలించి ప్రతిపాదనలు సమర్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు.రామగుండం కార్పొరేషన్ మూడవ డివిజన్ జంగాలపల్లి చెందిన బర్ల లక్ష్మి తమ డివిజన్లో డ్రైనేజ్ సిస్టం ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెద్దపల్లి మున్సిపాలిటీ టీచర్ల కాలనీకి చెందిన ఈర్ల సంపత్ పెద్దపల్లి మార్కెట్ వెనక నూతనంగా నిర్మిస్తున్న మురికి కాలువకు ప్రధాన కాలువ కనెక్ట్ చేయకుండా నేరుగా తన ఇంటి ఎదురుగా వచ్చే విధంగా పనులు ప్రారంభించారని, దీనివల్ల రానున్న రోజుల్లో కాలనీలో మురికి నీరు వస్తుందని, ప్రధాన కాలువకు కలిసే విధంగా డ్రైనేజీ దేశ మార్చాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అదనప కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడాల్లో సెయింట్ మేరీస్ విద్యార్థులు ప్రతిభవంతులు

పాఠశాల కరెస్పాండంట్ ప్రిన్సిపాల్ శౌరెడ్డి



**సుల్తానాబాద్, అక్టోబర్ 04( ది క్రైమ్ న్యూస్):** చదువుతో పాటు క్రీడాల్లో సెయింట్ మేరీస్ విద్యార్థులు ప్రతిభవంతులు అని పాఠశాల కరెస్పాండంట్, ప్రిన్సిపాల్ శౌరెడ్డి అన్నారు. అందుకు నిదర్శనం జగిత్యాలలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్ 14ఇయర్స్ ఖో ఖో విభాగంలో కె.అఖిల్ స్టేట్ లెవెల్ కి సెలెక్ట్ కావడం తోపాటు సుల్తానాబాద్ లొ జిల్లా స్థాయి అండర్ 17 ఖో ఖో విభాగంలో ఉమ్మడి జిల్లాకు కె.మహాలక్ష్మి సెలక్ట్ కావడం, పెద్దపల్లి లొ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ విభాగంలొ జి.సిధార్థ డిస్కస్త్రోలొ మొదటి స్థానం, రన్నింగ్ 600 మీటర్లలో రెండొవ స్థానం,ఎస్.అశ్విత డిస్కస్ త్రోలొ రెండొవ స్థానం సాధించి ఉమ్మడి జిల్లాల స్థాయికి ఎంపిక కావడం నిదర్శనం అన్నారు. మున్ముందు రాష్ట్ర, దేశ స్థాయిలలో ఆడి బంగారు పథకాలు సాధించి సుల్తానాబాద్ పేరు నిలపాలని ఆశాభావం వ్యక్తం చేశారు.విద్యార్థుల ఎంపిక పట్ల సెయింట్ మేరీస్ స్కూల్ కరెస్పాండంట్, ప్రిన్సిపాల్ శౌరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయలు కె.ప్రవీణ్, రాకేష్, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు.

## ఆత్మీయ సమ్మేళనంతో నూతన ఉత్తేజం

**ఇదే స్ఫూర్తి తో ఏకతాటిపై కలిసుందాం - కాపు నేతలు మహేందర్, సంజీవ్**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం ద్వారా తమ ఐక్యత చాటి చెప్పినట్లు, ఇదే స్ఫూర్తితో రాష్ట్రమంతా కాపులు కలిసికట్టుగా ఉండాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ పటేల్, కాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ పటేల్ అన్నారు. పెద్దపల్లి మండలం రాగినేడులో సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆత్మీయ సమ్మేళనంతో రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపులు ఐక్యతతో కలిసి మెలిసి ఉన్నారని సందేశం ఇచ్చామని అభిప్రాయపడ్డారు. మున్నూరు కాపుల హక్కులు సాధించుకోవడానికి ఏకతాటిపైకి రావాలని పిలుపు నిచ్చారు. ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేసిన ప్రతి ఒక్క కుల బాంధవులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి ఇమ్మడి శెట్టి మోహన్ పటేల్, రాష్ట్ర సోషల్ మీడియా ఎర్రం సంజీవ్ పటేల్, జిల్లా అధ్యక్షుడు అనుమాల మహేష్ పటేల్, తొగరి సురేష్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఆటల పోటీల్లో మెరిసిన భగవతి విద్యార్థులు...







**కరీంనగర్ టౌన్, నవంబర్4(ది క్రైమ్ న్యూస్)** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం లో జరిగిన ఎస్ జి ఫ్ రాష్ట్ర స్థాయి డబ్ల్యు యు ఎస్ హెచ్ యు పోటీలలో భగవతి పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న కె. స్నితిక రాష్ట్ర స్థాయిలో మూడవ స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని మరియు రంగారెడ్డి జిల్లాలో ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలలో పాఠశాలకు చెందిన ఎన్. అనీహశ్రీ రాష్ట్ర స్థాయి మూడవ స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించారని పాఠశాలల చైర్మన్ బి. రమణా రావు ఒక ప్రకటనలో తెలిపారు. నిన్నటి వరకు రాష్ట్ర స్థాయిలో జరిగిన ఈ ఆటలలో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచడం చాలా సంతోషాన్నిచ్చిందని వారు అన్నారు. ఇందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బహుమతులు పొందిన విద్యార్థులను వారు ఘనంగా సన్మానించారు అభినందనలు తెలిపారు. తమ పాఠశాల నుంచి జాతీయ స్థాయికి కూడా విద్యార్థులు పాల్గొనేలా వారికి తర్ఫీదు ఇప్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు బహుమతి గ్రహీతలను అభినందించారు.

# సంపాదకీయం

## నేతిబీర చందంగా... టిటిడి పాలకమండలి !

క్విడ్‌ప్రోకో...ఈ పదం వైఎస్ హయాంలో జగన్ గురించి బాగా ప్రాచర్యం పొందింది. నీకు మేలు చేసినందుకు...నాకు ఆర్థికంగా మేలు చేయడం అన్న పరిభాషలో వాడారు. తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారం అడ్డం పెట్టుకుని వైఎస్ జగన్ కంపెనీలకు మేళ్లు చేస్తే...అందుకు ప్రతిఫలంగా ఆదాయం పొందారని జగన్‌పై ఆరోపణలు ఉన్నాయి. జగన్ పాలనా కాలంలో కూడా ఇదే వ్యాప్తి చెందింది. చివరకు ఓట్లను రాబట్టు కోవడం కోసం బటన్ నొక్కి..డబ్బుల పందేరం చేశారు. అయితే ప్రజలు ఈ తాయిలాలకు లొంగలేదు. ఇక్కడ క్విడ్‌ప్రోకో పనిచేయలేదు. దీంతో మరోమారు జగన్‌కు అధికారం దక్కలేదు. స్థూలంగా ఇదీ జగన్ క్విడ్‌ప్రోకో.. వ్యవహారం. ఇప్పుడు అచ్చం అలాంటి వ్యవహారమే టిటిడి విషయంలో జరిగింది. చంద్రబాబు కూడా క్విడ్‌ప్రోకోను ఆశ్రయించారు. విపక్షంలో ఉన్న సమయంలో వార్తల పరంగా తనకు అండగా ఉన్న ఓ ఛానల్ ప్రతినిధిని ఏకంగా టిటిడి ఛైర్మన్‌ను చేసేసారు. అనూహ్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కనిపించినా..దీనివెనక క్విడ్‌ప్రోకో దాగి వుందని మెల్లగా జనాలకు ఇప్పుడిప్పుడే అర్థం అవుతోంది. కొండంత రాగం తీసి..ఇప్పుడు చంద్రబాబు తన సహజ రాజకీయన్యాయం పాటించారు. ఒకటి సొంత కులానికి చెందిన కమ్మవారిని నియమించుకున్నారు. జగన్ హయాంలో సొంతకులానికి చెందిన క్రిష్టియన్‌ను నియమించారు. జగన్ నిర్ణయానికి,చంద్రబాబు నిర్ణయానికి పెద్దగా తేడాలేదని గుర్తించాలి. తిరుమలను ప్రక్షాళనచేస్తా... తిరుమలను పరమ పవిత్రంగా మారుస్తానని చంద్రబాబు నాయుడు అధికారం లోకి రాగాను ప్రకటించారు. కొత్త ఇవోగా శ్యామలరావును పంపించారు. జెఇవోగా వెంకయ్య చౌదరిని పంపారు. ఆ తరవాత జగన్ హయాంలో లడ్డూ కల్తీ జరిగిందని గగ్గోలు మొదలయ్యింది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన మొదలయ్యింది. ఆందోళనలు, ధర్నాలు,సనాతన ధర్మం ఇలా..పోరాటాలు సాగాయి. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా సనాతన ధర్మాన్ని భుజానికి ఎత్తుకున్నాయి. అయితే ఇదంతా మంచికే అనుకునే సమయంలో కుండెడు తేనులో నీటిబొట్టు వదిలినట్లుగా తిరుమల పవిత్ర వ్యవహారం సాగింది. టిటిడి బోర్డులో ఆధ్యాత్మికతకు చోటిస్తారని అంతా భావించారు. తిరుమల వ్యవహారాలను చక్కిదిద్దుతానన్న చంద్రబాబు ప్రకటనను నమ్మారు. కానీ చంద్రబాబు తన చాణక్యాన్ని ప్రదర్శించి, తన రాజకీయపోరాటానికి మద్దతుగా నిలిచిన ఓ టీవీ ఛానల్ యజమాని బిఆర్ నాయుడును టిటిడి ఛైర్మన్ పదవికి ఎంపికచేశారు. నిజానికి ఇంత ఉదాత్తమైన పదవిని ఆధ్యాత్మిక ప్రయాణం సాగిస్తున్న ఎందరో మహానుభావుల్లో ఒకరిని ఎంపికచేస్తారి అంతా అనుకున్నారు. ఎందుకంటే చంద్రబాబు అలాంటి వాగ్దానాలు చేశారు. అలాంటి వారిని ఎవరినైనా ఎంపిక చేస్తారని భావించారు. రాజకీయంగా నిస్వార్థంగా ఉన్నవారిని ఎంపిక చేసి, తిరుమల శ్రీవారిని భక్తులకు చేరువ చేస్తారని నమ్మారు. నేను మారానని చెప్పిన చంద్రబాబు మారలేదని రుజువు చేసుకున్నారు. మొత్తంగా టీటీడీ పాలకమండలి నియామకంలో గందరగోళం నెలకొంది. టీటీడీ ఛైర్మన్‌గా బీఆర్ నాయుడు, కొందరు సభ్యులపై విమర్శలు వచ్చినా ...నిర్ణయం మారలేదు. మిడ్ నైట్ మసాలా షో నడిపిన వాళ్లకి టీటీడీ బాధ్యతలా..? అంటూ సోషల్ మీడియాలో దుమారం రేగుతోంది. కొందరు ఇతర రాష్ట్రాల సభ్యులపై కూడా ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా ఆధ్యాత్మికత కోసం పాటుపడుతున్న ఏ ఒక్కరూ ప్రస్తుత పాలకమండలిలో చోటు దక్కించుకోలేదు. నిజంగానే తిరుమల పవిత్రతను కాపాడాలన్నా, పటిష్టంగా మార్చాలన్నా అనేకమంది అకింత భావంతో పనిచేస్తున్నవారు ఉన్నారు. మాజీ డిజిపి అరవిందరావు ఉన్నారు. ఆయన ఎపికి చెందిన వారే. గతంలో సిఎస్‌గా, టిటిడి ఇవోగా పనిచేసిన ఎల్వీ సుబ్రమణ్యం ఉన్నారు. ఐవైఆర్ కృష్ణారావు లాంటి వారు ఉన్నారు. వీరంతా ఇవోలుగా బాగా పనిచేసిన అనుభవం కలిగిన వారు. వీరు కాకుండా రాజకీయంగా నిస్వార్థంతో ఉన్నవారు కూడా ఉన్నారు. కానీ వీరెవ్వరూ ముఖ్యమంత్రి చంద్రబాబు కళ్లకు ఆనలేదు. కారణం ఏమంటే ఇలాంటి వారితో ..తనకు పెద్దగా రాజకీయంగా ఒరిగేదేమీ ఉండదు కనుక. ఇకపోతే ఆధ్యాత్మిక రంగంలో ఉన్న వారికి కూడా పాలకమండలిలో చోటు దక్కలేదు. టీటీడీ పాలక మండలిలో బ్రాహ్మణులకు మొండి చెయ్యి ఇచ్చారు. ఏపీ నుంచి ఒక్క బ్రాహ్మణ వ్యక్తికి కూడా టీటీడీలో చోటు దక్కలేదు. సీఎం చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన హామీని గాలికి వదిలేశారు. టీడీపీ మేనిఫెస్టోలో టీటీడీ పాలకమండలిలో ఒక బ్రాహ్మణ వ్యక్తికి సభ్యులుగా అవకాశం ఇస్తామని హామీ ఇచ్చి దానిని తుంగలో తొక్కారు. బీఆర్ నాయుడుకు టీటీడీ ఛైర్మన్ పదవి ఇస్తారని ఎవరు కూడా ఊహంచి ఉండరు. అందుకే ఇప్పుడు టీటీడీ ఛైర్మన్‌గా బీఆర్ నాయుడు నియామకం చర్చనీయాంశంగా మారింది. బిఆర్ నాయుడుతో ఎన్నికల కంటే చాలా ముందే టీడీపీ ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. దానిలో భాగంగానే టిడిపికి ఆయన సారథ్యంలోని ఛానల్ బహుళ ప్రచారం నిర్వహించింది. ఇదంతా ఒక ఎత్తయితే రాష్ట్ర విభజన జరిగిన తరవాత తెలంగాణ ఎమ్మెల్యలేను అవమానాలకు గురిచేస్తున్నారు. వారి సిఫార్సులను పరిగణనలోకి తీసుకోవడం లేదు. మనమంతా ఒక్కటే.. అన్నదమ్ముల్లా కలసి ఉందామని చెబుతున్న వారు తెలంగాణ పట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో(టీటీడీ) తెలంగాణ ఎమ్మెల్యేల సిఫారసు లేఖలు రద్దు చెయ్యడం చాలా బాధాకరమని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఇప్పటికే పేర్కొన్నారు. టీటీడీలో తెలంగాణ భక్తులకు దర్శనాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. టీటీడీ ఇప్పటికైనా తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలు తీసుకొని దర్శనాలు కేటాయించాలని చేసిన డిమాండ్‌పై చంద్రబాబు స్పందించక పోవడం దారుణం కాక మరోటి కాదు. డిసెంబర్‌లో జరిగే తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యేలందరూ కలిసి ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుదని కూడా హెచ్చరిం చారు. కాగా శ్రీవారి దర్శనా నికి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలు తీసుకోవడం లేదనే విషయాన్ని డయల్ యువర్ ఈఓలో శ్యామలా రావు స్వయంగా చెప్పిన విషయాన్ని అనిరుధ్ రెడ్డి ప్రస్తావించారు. శ్రీవారి దర్శనానికి ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన సిఫారసు లేఖలు మాత్రమే అనుమతిస్తు న్నామని చెప్పారని తెలిపారు. అందుకే 'తెలంగాణ ఎమ్మెల్యేల సిఫారసు లేఖలు టీటీడీ రద్దు చేసింది. తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు సమన్యాయం, గౌరవం కల్పించాలి. తెలంగాణలో భద్రాచలంతో పాటు ముఖ్య పుణ్యక్షేత్రాలలో ఏపీ ప్రజాప్రతినిధులకు ప్రాముఖ్యత ఇచ్చి గౌరవిస్తున్నారు. తిరుమలలో కూడా తెలంగాణ సిఫారసు లేఖలు దర్శనాలు కేటాయించి గౌరవించాల్సి ఉంది.

# చిత్తవుతున్న పత్తి రైతులు



### అందని ద్రాక్షలా గిట్టుబాటు ధరలు
### దళారీలను ఆశ్రయిస్తున్న అన్నదాతలు

విజయనగరం : జిల్లాలో పత్తి రైతులు చిత్తవుతున్నారు. మద్దతు ధర లభించక విలవిల్లాడుతున్నారు.రైతులు అనివార్యంగా ప్రయివేటు వ్యాపారులకే విక్రయించుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. పత్తి పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అందని ద్రాక్షలా మారింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించకపోవడంతో క్వింటాకు వెయ్యి రూపాయల వరకు నష్టపోతున్న పరిస్థితి ఏర్పడింది. గతంలో ఏటా ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ద్వారా పత్తి కొనుగోలు చేపట్టేది. ఉమ్మడి విజయనగరం జిల్లాలో సాలూరు ఎఎంసి యార్డులో సిసిఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతుల నుంచి పత్తి కొనుగోలు చేసే అవకాశం వుండేది. అయితే గత కొంతకాలంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా చేతులెత్తేసింది. దీంతో జిల్లాలో సాలూరు, పాచిపెంట, మక్కువ, కొమరాడ, పార్వతీపురం, బల్జిపేట, కురుపాం, పాలకొండ, సీతంపేట మండలాల్లో సుమారు 12వేల ఎకరాల్లో పత్తి సాగతువుంది. దిగుబడి సుమారు 20వేల క్వింటాళ్ల వరకు ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. పొడవు గింజ పత్తి క్వింటాలుకు రూ.7500, పొట్టి గింజ పత్తి రూ.7120కు కొనుగోలు చేయాలని ప్రభుత్వం ప్రకటించింది. అయితే కాటన్ కార్పొరేషన్ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ప్రయివేటు వ్యాపారులకే విక్రయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. వ్యాపారులు నాణ్యతపై రకరకాల కారణాలతో పత్తి క్వింటాకు రూ.6200 నుంచి రూ.6400 మాత్రమే చెల్లిస్తున్నారు. దీంతో రైతులు క్వింటాకు వెయ్యి రూపాయల వరకు నష్టపోతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకటనలకే పరిమితమైంది. రైతుల కాయకష్టం దళారుల బోజ్యం గా మారింది.పెట్టుబడి డబ్బులు కూడా రాని పరిస్థితిరైతులు ప్రస్తుతం పత్తి ఏరివేత పనుల్లో వున్నారు. మొదటి విడత ఏరివేత అయిన తరువాత అమ్ముకోవాల్సిన పరిస్థితి వుంది. ఎకరా పత్తి సాగుకు రైతులు సుమారు రూ.25వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. దుక్కి నుంచి విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు, పండించిన తర్వాత ఏరివేత, రవాణా ఖర్చులు తడిసి మోపెడవుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఎకరా భూమిలో నాలుగు క్వింటాళ్ల పత్తి మాత్రమే దిగుబడి అవుతుంది. ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న ధర ప్రకారం చూస్తే రైతులు పెట్టిన పెట్టుబడి డబ్బులు కూడా రాని పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం మద్దతు ధర లభిస్తే ఎకరానికి రూ.5వేల నుంచి రూ.పదివేల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉంది. మద్దతు ధర లభించక పోతే తమ కష్టం దళారీల పాలయినట్లేనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కాటన్ జిన్నింగ్ మిల్లు యాజమాన్యంతో కుమ్మక్కురామభద్రపురం మండలంలోని ముచ్చర్లవలస గ్రామంలో నందిని కాటన్ జిన్నింగ్ మిల్లు వుంది. గత కొన్నేళ్లుగా ఈ మిల్లు యాజమాన్యం పత్తి రైతులను అడ్డగోలుగా దోపిడీ చేస్తోంది. వ్యవసాయ, మార్కెటింగ్, సిసిఐ అధికారులు జిన్నింగ్ మిల్లు యాజమాన్యంతో కుమ్మక్కై రైతులకు మద్దతు ధర అందకుండా చేస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కొన్నేళ్ల క్రితం వరకు సాలూరు ఎఎంసి యార్డ్‌లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేసేది. అయితే గత రెండేళ్లుగా సిసిఐ కొనుగోలు కేంద్రం జిన్నింగ్ మిల్లు వద్దనే ఏర్పాటు చేసి రైతులను దోపిడీకి గురి చేస్తోంది. మన్యం జిల్లాలో పత్తి సాగు చేస్తున్న సుదూర మండలాలైన పాలకొండ, సీతంపేట, భామిని, కొమరాడ, కురుపాం నుంచి కూడా పత్తిని జిన్నింగ్ మిల్లు వద్దకే తీసుకొచ్చి అమ్ము కోవాల్సిన పరిస్థితిని అధికారులు కల్పిస్తున్నారు. 50 నుంచి వంద కిలోమీటర్ల దూరం నుంచి పత్తిని రైతులు తీసుకురావడం కష్టమైన పనిగా భావిస్తున్నారు. దీంతో నష్టానికైనా వ్యాపారులకే తెగనమ్ముకొంటున్నారు. జిన్నింగ్ మిల్లు యజమాని కూడా కమిషన్ ఏజెంట్లను నియమించుకుని గ్రామాల్లో రైతుల నుంచి పత్తి కొనుగోలు చేస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.

# దీపం జ్ఞానానికి ప్రతీక

### కార్తీక దీపాలకు అందుకే ప్రత్యేకత

శ్రీశైలం: శివకేశవులకు అత్యంత ప్రీతిపాత్రమైన మాసం కార్తీకం. ఈ నెలలో చంద్రుని వెన్నెలకాంతులు పౌర్ణమి రోజున నిండుగా భూమిపైకి ప్రసరిస్తాయి. స్వచ్ఛమైన పాలనురుగు లాంటి వెన్నెలను మనం పౌర్ణమి రోజున వీక్షించగలం. శ్రీశైలంలో భక్తుల రద్దీ పెరిగింది. ఇక్కడ దీపాలంకరణ చేపట్టారు. క్షీరసాగర మధన సమయంలో వెలువడిన హాలహలాన్ని పరమేశ్వరుడు సేవించి తన గొంతులో వుంచుకున్నాడు. అయితే ఆ విష ప్రభావానికి శివుడు అస్వస్థతకు గురయ్యాడు. అగ్ని స్వభావం గలిగిన ఆ విషం నుంచి మహేశ్వరుడిని కాపాడమని అమ్మవారు అగ్నిదేవున్ని ప్రార్థించింది. అనేక సపర్యల అనంతరం శివుడు కోలుకున్నాడు. అగ్నిస్వభావం వున్న కృతికానక్షత్రానికి పార్వతీదేవి కృతజ్ఞతగా కార్తీక పౌర్ణమి నాడు జ్వాలాతోరణం ఏర్పాటుచేసింది. అందుకనే ఈ పౌర్ణమిని అత్యంత విశిష్టమైనదిగా పేర్కొంటారు. ఈ రోజున మహిళలు పగలంతా ఉపవాస దీక్షలో వుండి రాత్రి దీపారాధన చేయాలి. ఇంటి ముందు వాకిట్లలో, పుణ్యతీర్థాల్లో, దేవాలయప్రాంగణాల్లో , నదీతీరాల్లో, పుష్కరిణుల్లో దీపాలను వెలిగిస్తారు.ఇదో అద్భుతఘట్టం. కార్తీక మాసం ఆధ్యాత్మికపరంగా విశిష్టమైన నెల. ఈ మాసంలో అత్యంత పవిత్రమైనది కార్తీకపౌర్ణమి కావడంతో భగవంతుని కృపకు ఎంతో ఉపకరిస్తుంది. ఈ రోజున తమ శక్తికొలది దానాలు చేస్తే ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. మార్కండేయ పురాణగ్రంథం దానం చేస్తే మంచిదని ధర్మగ్రంథాలు పేర్కొంటున్నాయి. సంవత్సరంలో ప్రతి మాసానికీ ఒక్కొక్క విశిష్టత ఉంటుంది. అన్ని మాసాల్లోనూ కార్తికమాసానిది ఓ విశిష్టశైలి. ఇది హరిహరులకు ప్రీతికరమైన మాసమంటారు. హరి స్థితికారకుడైతే, హరుడు శుభంకరుడు. వీరిద్దరి ఆరాధన అంటే- మనం చరించే 'స్థితిగతి' సవ్యంగానూ, ఆచరించే ప్రతీ కర్మ శుభాలనిచ్చేదిగానూ ఉండాలన్న ఆశయసిద్ధికై అంతర్ముఖయానం గావించుకోవాలన్న దానికి ప్రతీక ఈ మాసమని చెబుతారు. కార్తికస్నానం, దీపం, వ్రతం, పౌర్ణమి, సమారాధన, ఉపవాసాలు, జాగరణలు భక్తితత్వాన్ని పెంచేవిధంగా ఉంటాయి. కార్తిక సోమవారాలు మరింత ప్రత్యేకం. మాసంలో ప్రాతఃకాలపు స్నానాలకు ఎంతో ప్రాముఖ్యమిస్తారు. ప్రాతఃకాలంలో చేసే స్నానం రుషీస్నానం, ఉత్తమమైంది. ఈ మాసం ప్రవేశించేనాటికి వర్షరుతువు సమాప్తమవుతుంది. వర్షజలధారలు సమస్తమూలికల సారాన్ని, భూపొరల్లోని ధాతువుల సారాన్ని కలగలుపుకొని నదుల్లోకి అంతర్వాహినిగా వచ్చిచేరతాయి. షధజలంలా జలప్రవాహాలు పరిఢవిల్లుతాయి. ప్రవాహవేగానికి ఎదురుగా నిలబడి స్నానమాచరిస్తే- జలప్రవాహాల్లో ఔషధీయగుణాలు, విద్యుత్ తరంగాలు దేహానికి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయి. స్నానానంతరం రావిచెట్టు, తులసి, ఉసిరిక చెట్ల వద్ద దీపారాధన, దైవారాధన చేయాలని శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ వృక్షసంపద ఆరోగ్య భాగ్యాన్ని కలుగజేస్తుంది. యజ్ఞ ద్రవ్యంగానూ ఉపయోగపడుతుంది. జ్ఞానానికి చిహ్నం దీపం. సర్వసంపదలు జ్ఞానంవల్ల లభిస్తాయి. ఈ మాసంలో దీపదానం ప్రాశస్త్యం చాలా ఉంటుంది. ఈ మాసం ఆసాంతం దీపారాధన చేసి చివరిరోజున వెలుగుతున్న వెండి ప్రమిదను దానంచేస్తే- అనంతపుణ్యఫలం, సకల ఐశ్వర్యాలు కలుగుతాయంటారు. జ్ఞానం సకల సంపదలకు నెలవు కాబట్టి, ఆ జ్ఞానాన్ని పదుగురికీ పంచి ప్రకాశవంతమైన జీవనవిధానాన్ని సమాజంలో నెలకొల్పాలన్న సందేశం ఇందులో ఉంది. మానవాతావరం దృష్ట్యా ఏక భుక్తమే ఆరోగ్యానికి శ్రీరామరక్ష. ఈ కాలంలో జఠరాగ్ని మందంగా ఉంటుంది. దాన్ని చురుగ్గా ఉంచేందుకు ఏకభుక్తమే ఔషధం. అన్నార్తుల క్షోభ ఎటువంటిదో తెలుసుకోవాలన్నది ఉపవాసాల పరమార్థం. ఉపవాసం అంటే ఆహారంలేకుండా దినం గడపడమని కాదు- భగవస్సాన్నిధ్యంలో ఆ రోజును గడపడం. కార్తిక సోమవారాలది పెద్ద సందడి. సోమవారం శివుడికి ప్రీతికరమైన రోజు. మారేడు దళాలతో పూజిస్తే శివసాయుజ్యం లభిస్తుందని పురాణప్రవచనం. శివుడు ప్రేమ మయుడు. విశ్వప్రేమతత్వం అలవరచుకోవడమే శివసాయుజ్యం- అదే జీవన పరమార్థం.కార్తిక పౌర్ణమిరోజున శ్రీమహావిష్ణువును షోడశోపచారాలతో పూజిస్తే యశస్సును, సామ్రాజ్యవైభవాలను పొందుతారని 'పురంజయుని' చరిత్ర తెలియజెబుతోంది. ఇది చాతు ర్మాస్యం. కార్తిక శుద్ధ ఏకాదశితో చాతుర్మాస్య వ్రతం పరిసమాప్తమవుతుంది.

# మహారాష్ట్ర ఎన్నికల్లో కీలక పరిణామం

### డీజీపీ రష్మీ శుక్లాకు బదిలీ వేటు

అమరావతి : ఎన్నికలకు ముందు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కీలక పరిణామం చోటు చేసుకున్నది. డీజీపీ రష్మీ శుక్లాను కేంద్ర ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసింది. తక్షణం ఆదేశాలు అమలులోకి వస్తాయని కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. కాంగ్రెస్ సహా రాజకీయ పార్టీల ఫిర్యాదు మేరకు ఎన్నికల సంఘం ఫిర్యాదు చేసింది. రష్మీ శుక్లా స్థానంలో వివేక్ ఫన్సాల్కర్‌కు తాత్కాలిక డీజీపీగా బాధ్యతలు అప్పగించారు. రష్మీ శుక్లా స్థానంలో సీనియర్ ఐపీఎస్ అధికారికి డీజీపీగా బాధ్యతలు అప్పగించాలని ఎన్నికల సంఘం మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. డీజీపీ నియామకం కోసం మంగళవారం మధ్యాహ్నంలోగా ముగ్గురు ఐపీఎస్ అధికారులతో కూడిన జాబితాను పంపాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. ఇటీవల జరిగిన సమీక్ష సమావేశంలో సీఈసీ రాజీవ్ కుమార్ అధికారులు నిష్పక్షపాతంగా ఉండడంతో పాటు విధులను నిర్వర్తించే సమయంలో పక్షపాతంగా కనిపించకుండా చూసుకోవాలని హెచ్చరించారు. అక్టోబర్ 259న రాజీవ్ కుమార్ మహారాష్ట్రలో రాజకీయ ప్రేరేపిత నేరాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీ రష్మీ శుక్లాను ఆదేశించారు. ఇటీవల ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ హత్య రాజకీయంగా సంచలనం సృష్టించింది. అక్టోబరు 12న బాంద్రా ఈస్ట్‌లో ముగ్గురు ముష్కరులు ఆయనను కాల్చి చంపిన విషయం తెలిసిందే.


## ఏపీలో టెట్ ఫలితాలను విడుదల చేసిన మంత్రి లోకేశ్

తూర్పుగోదావరి : ఏపీలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫలితాలు విడుదలయ్యాయి. మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ సోమవారం ఉదయం ఫలితాలను విడుదల చేశారు. టెట్ ఫలితాలను వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని నారా లోకేశ్ వెల్లడించారు. ఈ సందర్భంగా టెట్ అర్హత సాధించిన అభ్యర్థులకు ట్విట్టర్ వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా టెట్ కోసం 4,27,300 మంది దరఖాస్తు చేసుకున్నారు. అక్టోబర్ 3 నుంచి 21వ తేదీ వరకు టెట్ పరీక్షలు నిర్వహించగా.. 3,68,661 మంది హాజరయ్యారు.

## నాగుల చవితి సందర్భంగా
# పెద్దశేష వాహన సేవ

### నేటి రాత్రికి మాడవీధుల్లో ఊరేగనున్న శ్రీవారు

తిరుమల : నాగుల చవితి పర్వదినం సందర్భంగా తిరుమలలో నవంబరు 5వ తేదీ మంగలవారం పెద్దశేష వాహనంపై శ్రీవారు ఊరేగనున్నారు. రాత్రి 7 నుండి 9 గంటలవరకు శ్రీ మలయప్పస్వామివారు ఉభయ దేవేరులతో కలిసి దర్శనమివ్వనున్నారు. సర్పరాజైన ఆదిశేషువు జగన్నాథునికి నివాస భూమిగా, తల్పంగా, సింహాసనంగా స్వామివారికి విశేష సేవలందించినట్లు పురాణాలు చెబుతున్నాయి. శ్రీ వేంకటేశ్వరస్వామి సహస్రనామాలతో శేషసాయి, శేషస్తుత్యం, శేషాద్రి నిలయం అంటూ నిత్య పూజలు అందుకుంటున్నారు. అటు రామావతారంలో లక్ష్మణుడిగా, కృష్ణావతారంలో బలరామునిగా స్వామివారికి అత్యంత సన్నిహితునిగా వ్యవహరించే ఆదిశేషువు శ్రీ వైకుంఠంలోని నిత్యసూరులలో ఆద్యుడు. ఈ విధంగా స్వామివారు, దాసభక్తికి మారురూపంగా నిలిచే తన ప్రియ భక్తుడైన శ్రీ ఆదిశేషుడిపై ఉభయదేవేరులతో కూడి తిరువీధులలో విహరిస్తూ భక్తులకు అభయమివ్వడమే కాకుండా శరణాగతి ప్రపత్తిని కూడా సాక్షాత్కరింపచేస్తాడు. అందుకే బ్రహ్మోత్సవ వాహన సేవలలో కూడా తొలి ప్రాధాన్యత ఆదిశేషునికే ఆ భగవంతుడు ప్రసాదించాడు.




ఆధ్యాత్మికం

# జిడికె 11వ ఇంక్లైన్ రోడ్డును బి.టి రోడ్డుగా మార్చండి

**ఆర్జీ వన్ యాజమాన్యం వెంటనే రోడ్డును బాగు చేయాలి - జిడికె 11వ.ఇంక్లయిన్ ఏఐటియుసి సహాయ కార్యదర్శి గొడిశల నరేశ్ డిమాండ్**

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్) :** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికే 11వ ఇంక్లయిన్ లో పని చేస్తున్న కార్మికులు విధులకు హాజరు కావాలంటే గతంలో ఉన్న పాత రోడ్డు ను యాజమాన్యం పునఃరుద్ధరించినప్పటికిని ఇట్టి రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల బురద మయంగా మారడం తో పాటు రోడ్డు పై వర్షం నీరు నిలువ ఉండటం మూలంగా 11వ ఇంక్లయిన్ గని కి వెళ్ళే కార్మికులు తమ వాహానాలతో జారీ పడి, గాయాల పాలవుతున్నారని, వెంటనే యాజమాన్యం స్పందించి ఇట్టి రోడ్డు ను బి.టి.రోడ్డుగా మార్చి బాగు చేయాలని జిడికె 11వ ఇంక్లయిన్ ఏఐటియుసి పిట్ అసిస్టెంట్ సెక్రటరీ గొడిశల నరేశ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సోమవారం ఆయన ఇట్టి రోడ్డు ను పరిశీలించి అనంతరం మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం జిడికె 5వ ఇంక్లైన్ ను ఓసిపి గా మార్చడం వల్ల జిడికె 11వ ఇంక్లయిన్ కు విధులకు హాజరయ్యే కార్మికులు గోదావరిఖని విఠల్ నగర్, 5వ ఇంక్లైన్ ఏరియా, తిలక్ నగర్, రమేష్ నగర్, పరుశ రాం నగర్ లలో నివాసం ఉంటున్న కార్మికులు యాజమాన్యం జిడికె 5వ ఇంక్లైన్ నుంచి 2ఏ, టూ ఇంక్లయిన్, మూసివేసిన 3వ ఇంక్లైన్ మీదుగా సుందిల్ల, ముస్త్యాల గ్రామాల శివారు మీదుగా కొత్త రోడ్డు వేసినప్పటికీ, ఆ రోడ్డు పై విధులకు హాజరయ్యే కార్మికులు పలు రోడ్డు ప్రమాదాల వల్ల తీవ్ర గాయాల పాలవడంతో పాటు కొంత మంది కార్మికులు తమ విలువైన ప్రాణాలు కోల్పోయారని ఆయన పేర్కొన్నారు. ఇట్టి రోడ్డు ప్రమాదాలపై జిడికె 11వ ఇంక్లయిన్ కార్మికులు ఎన్నో సార్లు పలు రకాల ఆందోళనలు చేయడం తో, గని పై కార్మికులు విధులను బహిష్కరించడం మూలంగా యాజమాన్యం దిగి వచ్చి జిడికె 5వ ఇంక్లైన్ నుంచి 11వ ఇంక్లయిన్ కు గతంలో ఉన్న రోడ్డు ను పునః ప్రారంభం జరిగిందని, కాని ఇట్టి రోడ్డు ను బి.టి రోడ్డు మార్చక పోవడం మూలంగా, ఇటివల కురిసిన వర్షాలకు దెబ్బతిన్నదని, బురద, నీరు రోడ్డు పై ఉండటం వల్ల కార్మికులు తమ వాహానాలతో జారీ పడుతున్నారని ఆయన తెలిపారు. యాజమాన్యం వెంటనే స్పందించి ఇట్టి రోడ్డు ను బి.టి రోడ్డు గా మార్చాలని, లేకుంటే కొత్త రోడ్డు వల్ల మరల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. దీని వల్ల కార్మికులు, వారి కుటుంబాలు అవస్తలు పడె అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.



# రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం 3 లక్షల 74 వేల 703 రూపాయలు వసూళ్లు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్)** రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం రామగుండం లోని సదానందం సినిమ థియేటర్ యజమాని నుంచి 3 లక్షల 74 వేల 703 రూపాయలను వసూలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం కార్పొరేషన్ లో ఉన్న సదానందం సినిమా థియేటర్ ఆస్తి పన్ను గత 5 సంవత్సరాల నుండి చెల్లించని కారణంగా రామగుండం మున్సిపల్ కమిషనర్ ద్వారా వచ్చిన దరఖాస్తుకు రామగుండం తహసీల్దార్ కుమార స్వామి ద్వారా సంబంధిత సినిమా థియేటేర్ ప్రతినిధులకు నోటీసులు జారీ చేసి, ఆస్తి పన్ను చెల్లించని పక్షంలో రెవెన్యూ శాఖ ఆస్తి నీ స్వాధీనం చేసుకుని వేలం నిర్వహిస్తుందని నోటీసులు జారీ చేయడంతో సినిమా థియేటర్ ప్రతినిధులు బకాయిలో ఉన్న ఆస్తిపన్ను 3 లక్షల 74 వేల 703రూపాయలను సోమ వారం చెల్లించడం జరిగింది. ఇదే విదంగా ఇంకో (8) మంది రామగుండం కార్పొరేషన్ కి ఆస్తి పన్ను బకాయి ఉన్నారని వారికి కూడ తహసీల్దార్ రామగుండం నోటీసులు జారీ చేశారని వారు కూడ చెల్లించని పక్షం లో చట్టప్రకారం వారి ఆస్తులను రెవిన్యూ శాఖ ద్వారా స్వాధీన పర్చుకుని వేలం ద్వారా బకాయిలు వసూలు చెయ్యడము జరుగుతుంది అని ఈ 8 మంది లో ఒక సినిమా థియేటర్ యజమాని హైకోర్టు నూ ఆశ్రయించి స్టే పొందేందుకు ప్రయత్నం చేసినప్పటికీ సకాలం లో తహసిల్దార్ రామగుండం హై కోర్టు లో కౌంటర్ దాఖలు పర్చి వారికి స్టే రాకుండా కూడా అడ్డుకోవడం జరిగిందని అన్నారు. ఆస్తి పన్ను బకాయి ఉన్నవారు వీలైనంత త్వరగా చెల్లించగరని లేనిచో అందరి పై ఇలాగే రెవిన్యూ



రికవరీ చట్టం ద్వారా పన్ను భాఖాయిలని వసూలు చేసేందుకు తహసిల్దార్ ల ను రంగం లోకి దించుతనని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పదోన్నతిపై వెళుతున్న అధికారికి ఆత్మీయ సన్మానం

**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** ఎస్టేట్స్ జనరల్ మేనేజర్ గా పదోన్నతితో బదిలీపై కార్పొరేట్ కు వెళుతున్న రామగుండం మూడవ డివిజన్ ఓసీపీ.1 ప్రాజెక్టు అధికారి ఎన్.రాధాకృష్ణ ను, ప్రాజెక్టు కార్మికులు సోమవారం ఆత్మీయంగా సన్మానించారు.

ఉదయం ప్రాజక్ట్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్మికులు ప్రాజెక్టు అధికారి కి పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఆత్మీయంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యూ సి కేంద్రకమిటీ, జీఎం కమిటీ నాయకులు గడ్డం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ.. ప్రాజెక్టు క్లిష్ట పరిస్థితులలో, మూత పడ నున్న స్థితి నుంచి 30 సంవత్సరాల జీవితకాలం పెంచే స్థితికి తీసుకువచ్చిన ఘనత జిఎం ఎస్టేట్స్ రాధాకృష్ణ దేనని, అంతేకాకుండా, ఈ మధ్యనే 5 స్టార్ రేటింగ్ అవార్డుతో ప్రాజెక్టు తో పాటు సింగరేణి సంస్థకు కీర్తి ప్రతిష్టలు సాధించి, దేశంలోనే గుర్తింపు కల్పించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గని మేనేజరు



ఉదయ్ హరిజన్, రక్షణ అధికారి శ్రీనివాసరావు, సంక్షేమ అధికారులు సునీల్ ప్రసాద్, సాయి కృష్ణ, యూనియన్ నాయకులు గునుగంటి వెంకటస్వామి, శ్రీనివాసరావు ప్రభాకర్ రెడ్డి, కొలిపాక సారయ్య, సాంబయ్య, చంద్రయ్య, రవికుమార్, పెద్ది సమ్మయ్య, ఆకుల మల్లయ్య కిషన్ నాయక్, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మురుగునీటి సమస్యలు తలెత్తకుండా

# పటిష్ట చర్యలు: కార్పోరేటర్ నార్నె శ్రీనివాస రావు



**కూకట్‌పల్లి నవంబర్ 04 (ది క్రైమ్ న్యూస్):** మౌలిక సదుపాయాల కల్పనలో రాజీలేని కృషి చేస్తున్నట్లు కూకట్‌పల్లి సర్కిల్ హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు లో తలెత్తిన డ్రైనేజి సమస్యను సివరేజ్ బోర్డ్ అధికారులు, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నిజాంపేట్ రోడ్డు లో డ్రైనేజీ సమస్య ఉందని తెలిసిన వెంటనే వెళ్ళి పరిశీలించానని, డ్రైనేజి సమస్యను పరిష్కరించడానికి బకెట్ క్లినింగ్ చేపట్టాలని, మ్యాన్ హెూల్ నుండి ప్రతి మ్యాన్ హెూల్ వరకు బకెట్ క్లినింగ్ ద్వారా మ్యాన్ హెూల్ లో పేరుకుపోయిన పూడికను తీసి, డ్రైనేజి నీరు ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని సివరేజ్ బోర్డు అధికారులను ఆదేశించారు. డ్రైనేజి సమస్యాత్మకంగా నిత్యం పొంగే ప్రదేశాలలో, కాలనీ లలో ప్రథమ ప్రాధాన్యతగా పాత లైన్లు మార్చి, కొత్త లైన్లను కలపాలని బకెట్ క్లినింగ్ పెట్టి సమస్యను పరిష్కరించాలని, ఎక్కడ సమస్య ఉంటే అక్కడే పరిష్కారం చేయాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని సివరేజ్ బోర్డు అధికారులకు తెలిపారు. అలాగే ఇంకా ఇతర ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి గాని, కార్పొరేటర్ కార్యాలయం దృష్టికి తెచ్చిన ప్రతి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తూ, డివిజన్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు డ్రైనేజీ సూపర్వైజర్ ఓం ప్రకాష్ , వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, నాయకులు నిరంజన్ గౌడ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# అంత్యక్రియలకు ఆర్థికసాయం



**కూకట్ పల్లి అక్టోబర్ 04 (ది క్రైమ్ న్యూస్):** కూకట్‌పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీ బ్లాక్ నెంబర్ 130 లో నివసించే యశోద (49) అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్థానిక నాయకులను అదేశించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. సీ.హెచ్ భాస్కర్, ఎం.చంద్రయ్య, ఎ. సురేష్, ఎం.రమేష్, కాలనీ వాసులు తదితరులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# కమిటీ హాల్ నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్‌పల్లి నవంబర్ 04 (ది క్రైమ్ న్యూస్):** అభివృద్ధిలో అల్విన్ కాలనీ డివిజన్ ను అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు కూకట్‌పల్లి సర్కిల్ ఆల్విన్ కాలని డివిజన్ కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. డివిజన పరిధి లోని ఎల్లమ్మబండ మహాత్మాగాంధీ నగర్ లో యాభై లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న కమిటీ హాల్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సోమవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కమిటీ హాల్ నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టి, వీలైనంత త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కాలనీలో చిన్న చిన్న ఫంక్షన్లు జరుపుకోవడానికి, సమావేశాలు నిర్వహించుకోవడానికి కమిటీ హాల్ కాలనీ ప్రజలకు ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో పాండుగౌడ్, ప్రదీప్ రెడ్డి, షౌకత్ అలీ మున్నా,, వెంకట్ యాదవ్, ఇంద్రసేన రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పోశెట్టిగౌడ్, పద్మయ్య, గణేష్, సతీష్, నాగరాజు, ప్రేమ్ చంద్, సతీష్ గౌడ్, రాజు, సుమిత, ఏఇ రాజీవ్, వర్క్ ఇస్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లిపాకలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన శాసనసభ్యులు పాయం



**మణుగూరు, అశ్వాపురం, ది క్రైమ్ న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం, అశ్వాపురం మండలంలోని నెల్లిపాక గ్రామంలో శ్రీ శ్రీరామ కాటన్ మిల్ లో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం రైతులు తెచ్చిన పత్తిలో తేమ శాతాన్ని పరిశీలించారు. ఈ నేపథ్యంలో శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పత్తి వేసిన రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ,ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పాటు పత్తిలో తేమ శాతం బట్టి ధరలు నిర్ణయిస్తారు, సీసీఐ అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు.

# అలవెన్స్ కోతపై వకీల్ పల్లి గని కార్మికుల నిరసన



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** అండర్ గ్రౌండ్ అలవెన్స్ రికవరీ చేయడానికి నిరసిస్తూ, సింగరేణి రామగుండం రెండవ డివిజన్ వకీల్ పల్లి గని కార్మికులు సోమవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. కంపెనీ యాజమాన్యం అవసరాల మేరకు, అండర్ గ్రౌండ్ లో విధులు నిర్వహిస్తున్న తమను సర్ఫేస్ లో పనులు చేయించుకుని, నేడు అక్టోబర్ నెల వేతనాల నుండి, అండర్ గ్రౌండ్ అలవెన్స్ రికవరీ చేసిందని ఆరోపించారు. ఇది గమనించిన గని కార్మికులు మొదటి షిఫ్ట్ లో ఉదయం యాజమాన్య చర్యలపై నిరసనకు దిగారు. సంవత్సరం న్నర కాలం నుండి తమకు జనరల్ మజ్దూర్లుగా లెటర్లు ఇవ్వకుండానే సర్ఫేస్లో పనులు చేయించుకుని, దానికి తోడు ముందుగా ఎలాంటి సమాచారం కూడా ఇవ్వకుండా వేతనంలో కోత విధించడం అన్యాయం అంటూ కార్మికులు ఆరోపించారు. ఈ నిరసన కార్యక్రమంలో గని కార్మికులకు మద్దతుగా ఐఎన్టియుసి నాయకులు పాల్గొని, కార్మికులకు వెంటనే జనరల్ మద్దూర్లుగా లెటర్లు ఇవ్వాలని, అలాగే రికవరీ చేసిన అండర్ గ్రౌండ్ అలవెన్స్ డబ్బులు, తిరిగి కార్మికులకు చెల్లించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఇక ఈ నిరసన కార్యక్రమంలో సింగరేణి ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ నాయకులు కొత్త సత్యనారాయణ రెడ్డి, సంపత్ రెడ్డి, బాబురావు, జగదీశ్, రాజిరెడ్డి, సమ్మయ్య భూమయ్య, అరుణ్, రాహుల్, రాజేందర్, ఇతర నాయకులు కార్మికులతో పాటు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉద్యమకారుల మహా పాదయాత్రను జయప్రదం చేయండి: ఓరుగంటి ఆనంద్



**మానకొండూర్ (ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని పద్మావతి కళ్యాణ మంటపంలో నియోజకవర్గంలోని మానకొండూర్, శంకరపట్నం ,తిమ్మాపూర్, గన్నేరువరం, ఇల్లంతకుంట, బెజ్జంకి మండలాలకు చెందిన ఉద్యమకారులు ఉద్యమకారుల మహా పాదయాత్రకు సంబందించి సమావేశాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉద్యమ కారుడు, తెలంగాణ ఆహార భద్రత కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్ హజరై మాట్లాడుతూ....ఈనెల 27, 28న జరిగే ఉద్యమకారుల మహా పాదయాత్రకు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఉద్యమకారులు పాల్గొంటున్నారని ఉద్యమకారులకు గుర్తింపు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ మహా పాదయాత్ర రెండు రోజులు కొనసాగుతుందని పాదయాత్రకు తెలంగాణ నలుమూలల నుండి ఉద్యమకారులు రాబోతున్నారని నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఉద్యమకారుడు పార్టీలకు అతీతంగా, మతాలకు అతీతంగా ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయవలసిన బాధ్యత ఉన్నదని తెలిపారు.అనంతరం ఉద్యమకారుల ఫోరం జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి నియోజకవర్గ అధ్యక్షులు జోగి రెడ్డి మాట్లాడుతూ...... ఉద్యమకారులను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని కోరారు.కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ మోతే ఎల్లారెడ్డి మాట్లాడుతూ....తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నిరంతరం ఉద్యమకారుల పక్షాన కొట్లాడుతుందని,తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించే ఈ పాదయాత్రను విజయవంతం చేయవలసిందిగా నియోజకవర్గ ఉద్యమకారులకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు ఐల ప్రసన్న, మున్నక్క, మున్ని శరత్, ఆయా మండలాల అధ్యక్షులు చంద్రారెడ్డి, గడ్డం సంపత్, దేవనూరి సంజీవ్, భూమ సదానందం, బట్టి చంద్రమౌళి, బాపురెడ్డి, మాధవరెడ్డి, మలయాళ తిరుపతి, సత్యనారాయణ రావు నామాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా ప్రచార కార్యదర్శిగా కృష్ణ



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలం నాగేపెల్లికి చెందిన సింగరేణి ముద్దుబిడ్డ, సమాజ సేవలో ముందుండి నడిపించే సేవా గుణం కలిగిన తాటిపాముల కృష్ణను తెలంగాణ చేనేత ఐక్యవేదిక జిల్లా ప్రచార కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ ఆదేశాల మేరకు తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా ప్రచార కార్యదర్శి గా నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు ఆడపు శంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని,పద్మశాలి జాతి చైతన్యం కోసం చేనేత కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని, చేస్తారని ఆశీస్తూ ఆయన హృదయ పూర్వక అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..



**జమ్మికుంట నవంబర్ 4 (ది క్రైమ్ న్యూస్) :**జమ్మికుంట పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్ ఆద్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ రైతులు దళారులకు ధాన్యం విక్రయించవద్దని, ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతుధర పొందాలన్నారు. ఏ గ్రేడ్ రకానికి రూ.2320, బీ గ్రేడ్ కు రూ.2,300తో పాటు రూ.500 బోనస్ పొందాలని సూచించారు. ఇంటి వద్దనే ధాన్యం ఆరబెట్టుకు రావాలన్నారు. యార్డులో ఆరబెట్టడం వల్ల మిగితా రైతులకు విక్రయించుకోవడం ఇబ్బందిగా మారుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, మార్కెట్ సెక్రెటరీ మల్లేశం, ఆడితి సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు వైస్ చైర్మన్ మామిడి తిరుపతిరెడ్డి, సీఈవో రవీందర్, డైరెక్టర్లు తిరుపతిరావు, రాధిక, రాజయ్య, తిరుపతి, శ్రీలత, రాజశేఖర్, కుమార్, సమ్మయ్య, బక్కయ్య, లింగారావు, రమాదేవి పాల్గొన్నారు.

## తాలు, మట్టి పేల్లలు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తేవాలి

## – వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** తాలు, చెత్త చెదారం, లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి బోనస్ పొందాలని మండల వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ అన్నారు. ఆయన సోమవారం పలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులు వరి ధాన్యం లో తేమ శాతం 17 ఉండే విధంగా చెత్త, తాలు ,మట్టి పేల్లలు రాళ్లు, పాడైన పోయిన, రంగు మారిన, మొలకెత్తిన, పురుగు తిన్న ధాన్యం, పూర్తిగా తయారు కానీ ధాన్యం, ముడుచుకపోయినా ధాన్యం, తక్కువ రకంగా చూసుకోవాలని రామకృష్ణ రైతులకు సూచించారు. నిబంధనల ప్రకారం రైతుకు బోనస్ వస్తుందని పేర్కొన్నారు. కావున ప్రభుత్వం బోనస్ ఇచ్చేందుకు విధివిధానాలను రూపొందించిందని దాన్ని పాటించిన రైతులకు మాత్రమే బోనస్ వస్తుందని పేర్కొన్నారు. ప్రతి రైతు వరి ధాన్యాన్ని అన్ని విధాల సరిచూసుకొని తీసుకురావాలని కోరారు.

## జమ్మికుంట లోని పిల్లల హాస్పిటల్ పై కలెక్టర్ కు ఫిర్యాదు...

**జమ్మికుంట నవంబర్ 4 (ది క్రైమ్ న్యూస్)**

వాత్సల్య పిల్లల హాస్పిటల్ వైద్యుడి పై ప్రజావాణి లో కలెక్టర్ కు జమ్మికుంట పట్టణానికి చెందిన గట్టు సాయిరాం ఫిర్యాదు చేశాడు. ఇతను తన ఫిర్యాదు లో జమ్మికుంట పట్టణంలో వాత్సల్య పిల్లల హాస్పిటల్ లో వారం రోజుల కింద జరిగిన సంఘటనను ఇప్పటివరకు కూడా జిల్లా వైద్యాధికారులు పట్టించుకోకుండా ఉన్నారని దీనిని బట్టి చూస్తే వైద్యాధికారులు వాత్సల్య పిల్లల హాస్పిటల్ కు కొమ్ము కాస్తున్నారా అని పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని గట్టు సాయిరాం పేర్కొన్నాడు.

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు జీడి మల్లేష్..



**జమ్మికుంట నవంబర్ 4 (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్రంగా మోసం చేసిందని బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ అన్నాడు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు జమ్మికుంట పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం జీడి మల్లేష్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతు డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని మినిమం సపోర్ట్ ప్రైస్ ధరకు 500 రూపాయలు బోనస్ కలిపి కొంటామని చెప్పి అధికారంలోకి వచ్చాక నేడు సన్న రకం వరి ధాన్యాన్నికి మాత్రమే 500 రూపాయల బోనస్ ఇస్తామని దొడ్డు రకం వరి ధాన్యానికి బోనస్ ఇవ్వలేమని చెప్పి రైతులను మోసం చేశారని జీడి మల్లేష్ మండిపడ్డాడు. కాంగ్రెస్ మేనిఫెస్టో లో చెప్పిన విధంగా దొడ్డు రకం వరి ధాన్యానికి కూడా 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశాడు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని, కానీ వరి కోతలు ప్రారంభమై రైతులు దిక్కుతోచని స్థితిలో తక్కువ ధరకు ప్రైవేటు వ్యాపారులకు వరి ధాన్యం అమ్ముకునే దుస్థితి రాష్ట్రంలో తయారైందని, దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వం సరైన సమయంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడమేనని మల్లేష్ ఆరోపించారు. రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు అన్నకి ఇది నిదర్శనం అని అన్నారు. వెంటనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పండించిన ప్రతి గింజలు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక వసతులు కల్పించి, గన్ని సంచులు, సుతిలు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. లేనట్లయితే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని మల్లేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్ కోరే రవీందర్ పల్లపు రవి మేక సుధాకర్ రెడ్డి ఇటికాల స్వరూప మోడం రాజు బూరుగుపల్లి రామ్ రాచపల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతకానుల బతుకమ్మ వేడుకలు..

**హుజురాబాద్ నవంబర్ 3 (ది క్రైమ్ న్యూస్)**



హాసన్ పర్తి మండలం సీతంపేట గ్రామంలో నేతకాని కులస్తులు దీపావళి పండుగకు మూడు రోజులు ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారు.మొదటి రోజున బంక మట్టి తెచ్చి జోడు ఎడ్లను తయారు చేసి పాడి పంటలు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పంటల దిగుబడులు ఎక్కువగా వచ్చులగున దేవునికి మొక్కుబడులు చెల్లిస్తారు.రెండవ రోజున మట్టితో చేసిన ఎడ్లను మగవారు అందరు కలిసి ఊరేగిస్తూ ఊరి చివర ఉన్న వాగులో వాటిని నిమర్జనం చేస్తారు. అనంతరం రంగులు చల్లుకుంటూ స్నేహితులు ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొంటూ ఆనందంతో తిరిగి ఇంటివద్దకు వస్తారు. మూడవ రోజు ఆడపడుచులు అందరు కలిసి బతుకమ్మను తయారు చేసి ఆటపాటలతో ఆడుకుంటూ బతుకమ్మను వాగులో వదిలేసి వస్తారు. ఇలా ప్రతి సంవత్సరం ఈ దీపావళి పండుగను నేతకానీ కులస్తులు ఘనంగా జరుపుకుంటారు

### అనారోగ్యంతో బాధపడుతున్న

## బాధితునికి 50 కేజీల బియ్యం పంపిణీ



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):**
ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీకి చెందిన గౌడుగు శకుంతల తనయుడు కుమార్ కుటుంబానికి సోమవారం సీతారామ సేవా సమితి సభ్యులు చేయూతను అందించారు. గత కొద్దిరోజులుగా గౌడుగు శకుంతల, ఆమె కుమారుడు కుమార్ ఇద్దరికీ కాలుకు ఇన్ఫెక్షన్ సోకి అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఎలాంటి పనులు చేసుకోకుండా ఇంటికే పరిమితం కావడంతో ఇల్లు గడవ డం ఇబ్బందిగా మారింది. ఈ విషయం తెలుసుకున్న సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ సేవా సమితి సభ్యులతో కలిసి 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను అందించగా, బతుకమ్మ ఛానల్ రిపోర్టర్ కంది నాగరాజు వెయ్యి రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీతారామ సేవా సమితి సభ్యులు కంది సుజాత, మెడగొని స్వప్న, గాదం సరిత లక్ష్మి, కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సర్వే అవగాహన శిక్షణ కార్యక్రమం



**ధర్మారం, నవంబర్ 4 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కుల గణనలో భాగంగా సమగ్ర ఇంటింటి సర్వే చేయటానికి పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండల పరిషత్ కార్యాలయములో ఉన్నత అధికారులతో సోమవారం రోజున శిక్షణ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి తహసీల్దార్ పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా సూపర్వైజర్లకు మరియు కొత్తగా నియామకం కాబడిన ఎన్యుమరేటర్లు ఎస్ జి టి టీచర్స్ సిఆర్పి లకు సర్వే పై అవగాహనా మరియు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో సూపర్వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు మరియు కొత్తగా నియామకం కాబడిన ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి సభ్యత్వ నమోదు పై అవగాహన సదస్సు



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్)**
భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ప్రాథమిక సభ్యత్వం పూర్తిచేసి క్రియాశీల సభ్యుల నియామకం కోసం గాను సమాయత్తం అవుతుంది. రామగుండం నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులతో గోదావరిఖని ప్రైవేట్ హొటల్లో సోమవారం సమావేశం కావడం జరిగింది. ఈ సమావేశానికి రామగుండం అసెంబ్లీ నియోజవర్గ ఇన్చార్జి అభ్యర్థి కందుల సంధ్యారాణి అధ్యక్షత వహించగా బిజెపిపార్టీ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ సహాయ అధికారి క్యాతం వెంకటరమణ రామగుండం నియోజకవర్గ సహయోజఖ్ గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, పార్టీ సంస్థా గత ఎన్నికల విధి విధానాలపై తెలియజేయడం జరిగింది. వంద మంది సాధారణ సభ్యులను చేర్పించినవారు క్రియాశీల సభ్యులుగా ఎంపిక కాబడతారని. పోలింగ్ బూత్ వారిగా ఎన్నికల నిర్వహించుటకు గాను ఆ పోలింగ్ బూత్‌లో కనీసం 50 మంది సభ్యులు పార్టీలో సభ్యులై ఉండాలని తెలియజే యడం జరిగింది. పోలింగ్ బూత్ ఎన్నికల అనంతరం క్రియాశీల సభ్యులతో మండల పార్టీని ఎన్నుకోవడం జరుగుతుంది అని తదనంతరం జిల్లా పార్టీ కమిటీని ఎన్నుకుంటారని సంస్థా గత ఎన్నికల రిటర్నింగ్ సహాయ అధికారి క్యాతం వెంకటరమణ తెలియజేశారు. సమావేశంలో 100 మంది సభ్యులను చేర్పించి క్రియాశీల సభ్యత్వం కోసం గుండెబోయిన భూమయ్య, గోపగాని నవీన్ గౌడ్ దరఖాస్తులు సమర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కోడూరు రమేష్, బాణాల స్వామి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీకి జరిగింది అన్యాయం

### తక్షణమే ప్రభుత్వం సహాయం చేయాలి

### – యు వై ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్.




**(ది క్రైమ్ న్యూస్) నవంబర్ 4 – 2024** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో ఇటీవల గర్భిణీ స్త్రీ కడుపులో శిశువు మరణించిన సంగతి అందరికీ తెలిసినదేని యు వై ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ ఆయన మాట్లాడుతూ గత సోమవారం కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ డెలివరీ అవుతుందని డాక్టర్ మౌనిక నిర్లక్ష్యం వహించినందుకు గర్భిణీ స్త్రీ కడుపులో పాప చనిపోవడం జరిగిందని అన్నారు. తక్షణమే డాక్టర్ మౌనికను సస్పెండ్ చేసి, గర్భిణీ స్త్రీకి ప్రభుత్వం పది లక్షల రూపాయలు సహాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రైతుల వద్ద మద్దతు ధరపై
# ధాన్యం కొనుగోలు చేయాలి
## పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ధర్మారం, నవంబర్. 4 (ది క్రైమ్ న్యూస్):** ధర్మారం మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష, కొనుగోలు కేంద్రాల వద్దకు వచ్చే రైతుల వద్ద నుంచి నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో విస్తృతంగా పర్యటించారు. దొంగతుర్తి , ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డు, మల్లాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేసి అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... కొనుగోలు కేంద్రాల ఇంచార్జి అధికారులు రైతుల వద్ద నుంచి నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర పై వేగవంతంగా కొనుగోలు చేసే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ అధికారులు కోతల సమయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, హార్వెస్టర్ల వినియోగంలో పాటించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలు విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వెంటనే సంబంధిత మిల్లులకు లేదా గోదాములకు తరలించాలని, ధాన్యం తరలింపులో ఎక్కడ వాహనాల కొరత రాకుండా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## కలెక్టర్‌ను కలిసిన గ్రంథాలయ చైర్మన్,మార్కెట్ చైర్మన్



సుల్తానాబాద్, నవంబర్ 04( ది క్రైమ్ న్యూస్ ): పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ఇటీవల నియామకమైన అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ గా నియామకమైన మినుపాల ప్రకాశరావు లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుతో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్షను సోమవారం తన చంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావుకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

## యాదవుల సదర్ సమ్మేళనాన్ని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు కృతజ్ఞతలు
## మేకల మారుతి యాదవ్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణలో యాదవుల అతి ముఖ్యమైన జీవనాధారం అయినా పాడి పరిశ్రమ, ఆ జీవాలతో యాదవుల జీవితంలో విడదీయరాని అనుబంధం ఉంటుంది దానికి గుర్తుగా దీపావళి పండుగ తర్వాత రెండో రోజు జరుపుకొనే పాడి పరిశ్రమకు సంబంధించిన జీవాలను అలంకరించి వాటిని పూజించే సంప్రదాయం స్వాతంత్రం రాకముందు నిజాం కాలం నుంచి కొనసాగుతుంది.అట్టహాసంగా జరుపుకునే యాదవుల సదర్ సమ్మేళనాన్ని పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం నవంబర్ 02న రోజున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. సదర్ సమ్మేళనాన్ని ప్రతి ఏడాది రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను శాంతి కుమారి ఆదేశించారు. ఇట్టి గొప్ప నిర్ణయాన్ని తీసుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు కి యాదవ సమాజం పక్షాన మేకల మారుతి యాదవ్ శనర్థులు తెలియజేశారు. యాదవులందరూ ఐక్యతతో ఉండి సదర్ సమ్మేళనాన్ని ప్రతి గ్రామ గ్రామాన పండగల నిర్వహించాలని కోరారు.

# సింగరేణి పేరును దేశంలో చాటిన ఘనత రాధాకృష్ణ దే
## జిఎం రాధాకృష్ణకు ఘన సన్మానం

**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** జిఎం ఎస్టేట్స్ గా పదోన్నతిపై వెళుతున్న ప్రాజెక్ట్ ఆఫీసర్ రాధాకృష్ణ కార్మికులు గని ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. క్లిష్ట పరిస్థితులలో మూతపడుతున్న స్థితి నుంచి 30 సంవత్సరాల జీవితకాలం పెంచే స్థితికి తీసుకువచ్చిన ఘనత జిఎం ఎస్టేట్స్ గా పదోన్నత్తిపై కొత్తగూడెం వెళుతున్న గని ప్రాజెక్ట్ ఆఫీసర్ రాధాకృష్ణ దే నని కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. 2001 జూలై నెలలో ప్రాజెక్టు అధికారిగా వచ్చి నాలుగు సంవత్సరాల నాలుగు నెలల కాలం పాటు సుదీర్ఘంగా పనిచేసి ఎన్నో క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొని ఫాల్ట్ ఏరియాలో దాగి ఉన్న బొగ్గు నిల్వలు వెలికి తీసి వార్షిక లక్ష్యానికి మించి అధిక ఉత్పత్తిని అందించే ప్రణాళికలతో గనిని నడిపి, ప్రతియేడు ఉత్తమ గనిగా అవార్డలతోపాటు, ఈ మధ్యనే 5 స్టార్ రేటింగ్ అవార్డుతో ఓసి1 గనితో పాటు సింగరేణి పేరును దేశంలో చాటిన ఘనత

రాధాకృష్ణ దే కొనియాడారు. ప్రమాదం జరగకుండా ఉండేందుకు గనిలో అత్యధిక పొడవు లైట్ వెహికల్ దారిని తయారు చేపించి, పైనుంచి పని ప్రదేశము ఫేస్ వరకు రాత్రి వేళలో చీకటి లేకుండా వెలుతురు ఏర్పాట్లు చేపించడంతోపాటు, వర్షాభావంతో నిండిన సంపులోని నీళ్లను తోడే ప్రక్రియ, అధిక వేడి గ్యాస్ తో కలిగి ఉన్న బొగ్గు నిలువలను సమర్థవంతంగా సురక్షితంగా వెలికి తీసే ప్రయత్నంలో తన అనుభవ చాతుర్యంతో గనిని నడిపి లక్ష్యానికి మించి అధిక ఉత్పత్తి సాధనలో గనికి మంచి పేరు సాధించిన ఘనత రాధాకృష్ణ దే అని కొనియాడుతూ ఘనంగా సన్మానించిన ఉద్యోగులు. సింగరేణి ఆర్జీ-త్రీ ఓసి-వన్ గని సైట్ ఆఫీస్ నందు ఐఎన్టిసి కేంద్ర కమిటీ నాయకుడు గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన




కార్యక్రమంలో అన్ని విభాగాలు ఉద్యోగులు పాల్గొని శాలువాలు, మెమెంటోలు అందిస్తూ, స్వీట్ తినిపించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రాధాకృష్ణ విధి నిర్వహణలో తనకున్న అనుభవంతో క్లిష్ట పరిస్థితుల్లో బావి నడుపుటకు సహకరించిన ఉద్యోగులందరికీ మనస్ఫూర్తి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గని మేనేజరు ఉదయ్ హరిజన్, రక్షణ అధికారి శ్రీనివాసరావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయభాస్కర్, బైరి రమేష్, మధు, కేవిరమణారెడ్డి, వినాయక్, జనార్ధన్, సంక్షేమ అధికారులు సునీల్ ప్రసాద్, సాయి కృష్ణ, యూనియన్ నాయకులు డిటి రావు వెంకటస్వామి, శ్రీనివాసరావు ప్రభాకర్ రెడ్డి, కొలిపాక సారయ్య, సాంబయ్య, దుస్స రవీందర్, చంద్రయ్య, రవికుమార్, పెద్ది సమ్మయ్య, ఆకుల మల్లయ్య, కిషన్ నాయక్, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజి ఎంపిటిసి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

**సుల్తానాబాద్, నవంబర్ 04( ది క్రైమ్ న్యూస్ ):** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ కు చెందిన కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపిటిసి పల్లా సురేష్, తండ్రి, తల్లి పల్ల సరోజన సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పల్లా రమేష్, సీనియర్ జర్నలిస్ట్ పల్లా మహేష్, పల్లా శ్రీనివాస్ వారినీ ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్ రావు సోమవారం పరామర్శించారు. వారి తల్లిదండ్రుల చిత్రపటాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. వారి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు ,జిల్లా జడ్పిటిసి మాజీ వైస్ చైర్ పర్సన్ రేణుక రాఘ్షనర్సు, కదంబ పూర్ మాజీ సర్పంచ్ కోడం అజాయ్, పడాల సతీష్, మహేందేర్ , జూపల్లి రాజేశ్వరరావు ,ఫకీర్ యాదవ్, సంపత్ ,తదితరులు పాల్గొన్నారు.



# కన్నూరి శ్రీశైలం కు గౌతమి నంది అవార్డు ప్రధానం

**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలం రామయ్యపల్లి చెందిన కన్నురి శ్రీశైలం కు గౌతమీ నంది అవార్డును ప్రధానం చేశారు.దీపావళి పురస్కరించుకొని నిన్న రాత్రి హైదరాబాదులోని త్యాగరాజ కీర్తన ఆలయంలో జరిగిన గౌతమి నంది అవార్డు ప్రధాన ఉత్సవాలలో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో అను అణగారిన వర్గాల నుండి తాను చేస్తున్న సేవలకు కాను కన్నూరి శ్రీశైలం మహాదేవ్ ఆధ్యాత్మిక వేతగా లెజెండ్ అవార్డును తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం కని మీరు దైవాగ్నేష్ శర్మ, అవదానుల ప్రసాద్ శర్మ అలాగే కేడియం చారిటబుల్ ట్రస్టు విశ్వవిఖ్యాత అవార్డు గ్రహీత డాక్టర్ ఎస్పీ వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గోల్డ్ బాయి గా పేరుందిన సూర్య భాయ్ జబర్దస్త్ ఆర్టిస్టులు వెంకీ, ప్రధాన టీవీ కళాకారులు మురళి నాయక్ అలాగే డాక్టర్ ఈయనసపల్లి నరేష్ మొదలగు కళాకారులందరిచే ఘనంగా సన్మానించి ఆధ్యాత్మిక రంగంలో లెజెండ్ అవార్డును ప్రధానం చేసినారు. ఈ కార్యక్రమంలో మాతంగి కళ్యాణి, జ్యోతి, రాధిక, కోటేశ్వర్, వంశీధర్ శర్మ, గోకుల్నాథ్ జోషి మొదలగు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు




**సుల్తానాబాద్, నవంబర్ 04 (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లాలో జరిగిన కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎస్ జి ఎఫ్ టేబుల్ టెన్నిస్ క్రీడల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ కనబర్చి సత్తా చాటారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన టేబుల్ టెన్నిస్ పోటీలలో అండర్- 14 బాలుర విభాగంలో మొదటి బహుమతి,అండర్- 14 బాలికల విభాగంలో రెండవ బహుమతి సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.అలాగే సుల్తానాబాద్ సెయింట్ మేరీ పాఠశాలలో జరిగిన పెద్దపెల్లి జిల్లా స్థాయి ఖో ఖో పోటీలలో అండర్ 17 బాలికలు మొదటి బహుమతి గెలుపొందారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియా విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలలో ఆసక్తి కనబ రిచి రాణించాలని, వ్యాయామ ఉపాధ్యాయులకు ఇస్తున్న ప్రోత్సాహంతో, విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికితీస్తూ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక రావడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడాల్లో సెయింట్ మేరీస్ విద్యార్థులు ప్రతిభావంతులు

### – పాఠశాల కరెస్పాండంట్ ప్రిన్సిపాల్ శౌరెడ్డి



**సుల్తానాబాద్ 04( ది క్రైమ్ న్యూస్):** జగిత్యాలలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్ 14ఇయర్స్ ఖో ఖో విభాగంలో కె.అఖిల్ స్టేట్ లెవెల్ కి సెలెక్ట్ కావడం తోపాటు సుల్తానాబాద్ లో జిల్లా స్థాయి అండర్ 17 ఖో ఖో విభాగంలో ఉమ్మడి జిల్లాకు కె.మహాలక్ష్మి సెలక్ట్ కావడం, పెద్దపల్లి లో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ విభాగంలో జి.సిధ్ధార్ధ డిస్కస్ త్రో లో మొదటి స్థానం, రన్నింగ్ 600 మీటర్లలో రెండొవ స్థానం,ఎస్.అశ్విత డిస్కస్ త్రో లో రెండొవ స్థానం సాధించి ఉమ్మడి జిల్లాల స్థాయికి ఎంపిక కావడం నిదర్శనం అన్నారు. మున్ముందు రాష్ట్ర, దేశ స్థాయిలలో ఆడి బంగారు పథకాలు సాధించి సుల్తానాబాద్ పేరు నిలపాలని ఆశాభావం వ్యక్తం చేశారు.విద్యార్థుల ఎంపిక పట్ల సెయింట్ మేరీస్ స్కూల్ కరెస్పాండంట్, ప్రిన్సిపాల్ శౌరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయలు కె.ప్రవీణ్, రాకేష్, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు.

## అనారోగ్య భాదితునికి ప్రభుత్వ ఎల్ఓసి అందజేత



**తిమ్మాపూర్ (ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పొలంపల్లి గ్రామానికి చెందిన బండపెల్లి మల్లేశం అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరగా పరిస్థితి తీవ్రం కావడంతో హైదరాబాద్ వెళ్ళాలని వైద్యులు సూచించగా, పొలంపల్లి మాజీ ఎంపీటీసీ బండారి రమేష్, అశిక్ పాషా పరిస్థితిని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్ళగా స్పందించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ ఆర్ఎంఓ తో మాట్లాడి మల్లేశంకు ప్రభుత్వం ద్వారా 1,70,000 రూపాయల ఎల్ఓసి ఇప్పించారు.ఈ ఎల్ఓసిని మాజీ ఎంపీటీసీ రమేష్,ఆశిక్ పాషా హైదరాబాద్ లో చికిత్స పొందుతున్న మల్లేశంకు సోమవారం అందజేశారు.తనను ఆపదలో ఆదుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లికి, మాజీ ఎంపీటీసీ బండారి రమేష్, ఆశిక్ పాషా లకు మల్లేశం కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఓసిపి-వన్ ప్రాజెక్టుఅధికారి రాధాకృష్ణ కార్మికుల పక్షపాతి

### – ప్రాజెక్ట్ అధికారి రాధాకృష్ణకి ఘన సన్మానం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రామగుండం సింగరేణి సంస్థ ఆర్ జి-త్రీ లోని ఓసిపి-వన్ ప్రాజెక్టు అధికారి రాధాకృష్ణ సింగరేణి కార్మికుల పక్షపాతి అని పలువురు వ్యాఖ్యానించారు. ఓసిపి మైన్-వన్ బేస్ వర్కుషాప్ లో రాధాకృష్ణ ప్రాజెక్ట్ అధికారి జనరల్ మేనేజర్ గా పదోన్నతి పై కొత్తగూడెం కార్పొరేట్ ఎస్టేట్ కు బదిలీ పై వెళ్తున్న సందర్భంగా తోటి అధికారులు. కార్మిక సంఘాలు ఉద్యోగులందరు ఘనంగా సత్కరించారు. వక్తలందరు రాధాకృష్ణ సేవలు కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులతో ఉండి రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తిని తేవడం జరిగిందని పలువురు కొనియాడారు. అలాగే ఓసిపి మైండ్ ఒకటికి ఫైవ్ స్టార్ తెప్పించిన ఘనత రాధాకృష్ణకి దక్కిందని అన్నారు. మళ్లీ రామగుండం ప్రాంతానికి జిఎం గా రావాలని పలువురు ఆకాంక్షించారు.సీనియర్ పి ఒ వడ్లకొండ సునీల్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో ఎస్ ఓ ఎమ్ ఉదయ్ హరిజన్ . ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్ . హెచ్ ఓ డి .జి. సత్యనారాయణ కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సాన రామకృష్ణారెడ్డి, నల్లవెల్లి శంకర్, అనగానే లక్ష్మీరాజ్యం, ఇతర అధికారులు,నాయకులు గడ్డం తిరుపతి. ఎనగందుల సదానందం. నక్క రమేష్ నరిమెట్ల . శ్రీనివాస్ జక్కుల దామోదర్ రావు. పంజాల వెంకటేశ్వర్లు కాంతాల కిషన్ రెడ్డి తుంగపిండి ఆనంద్ వర్కమెన్ ఇన్స్పెక్టర్లు సేఫ్టీ. మైన్ కమిటీ మెంబెర్స్ కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కాలర్షిప్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలం నాగపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన ప్రతిభావం తులైన ఆరుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ రెండువేల నగదు స్కాలర్షిప్(ఉపకార వేత్తనం) ప్రజ్ఞా ఫౌండేషన్ (నార్వె) ఫౌండర్ కర్నె లక్ష్మీనారాయణ అందజేశారు. సోమవారం పాఠశాలకు విచ్చేసిన ఆయన ప్రతిభ కనబరిచిన ఆరుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రెండు వేల రూపాయలు ఉపకార వేతనం( స్కాలర్షిప్) అందించి అభినందించారు. మా పాఠశాలను ఎంపిక చేసుకుని అమూల్యమైన సమయాన్ని వెచ్చించి ప్రతి సంవత్సరం విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఇచ్చి ప్రోత్సహిస్తున్న కర్నే లక్ష్మీనారాయణకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హైమావతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వరి కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి : తహసిల్దార్ వాసంతి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** కమాన్ పూర్ మండలంలోని కమాన్ పూర్, సిద్దిపల్లె, ములకలపల్లి, రాజాపూర్, గుండారం, పేరపల్లి గ్రామాల్లో సోమవారం సెర్ఫ్ ఆధ్వర్యంలో వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడారు. 2024-25 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కనీస మద్దతు ధర క్వింటాలుకు గ్రేడ్ "ఏ" రకానికి రూ, 2320 లుగా, సాదారణ రకానికి రూ, 2300 లుగా మద్దతు ధరను ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా దాన్యాన్ని తీసుకవచ్చి కనీస మద్దతు ధరను పొందాలని కోరారు. దళారులకు తక్కువ ధరకు దాన్యం విక్రయించి నష్టపోవద్దని సూచించారు. అలాగే రైతులు వరి దాన్యాన్ని తేమ శాతం 17 ఉండేవిధంగా, చెత్త,తాలు, మట్టి పెళ్ళలు, రాళ్లు, పాడై పోయిన, రంగు మారిన, మొలకత్తిన, పురుగు తిన్న దాన్యం, పూర్తిగా తయారు కానీ, ముడుచుక పోయిన దాన్యం, తక్కువ రకముల మిశ్రమం లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వాసంతి, మండల వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ, ఆర్. ఐ గౌతమ్, జూనియర్ అసిస్టెంట్ కిరణ్, ఏ. పీ. ఎం శాలజా శాంతి, సీసీ లు శ్రీనివాస్, రైతులు, హమాలీలు, దాన్యం కొనుగోలు నిర్వాహకులు పాల్గొన్నారు.

## సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు వెంటనే బోనస్ చెల్లించాలి

### కార్మిక సంఘం అధ్యక్షుడు బయపు మనోహర్ రెడ్డి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** బసంత్ నగర్, పాలకుర్తి మండలం బసంత్ నగర్ లోని కేసోరం సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు వెంటనే బోనస్ చెల్లించాలని పర్మనెంట్ కార్మికుల సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి యజమాన్యాన్ని డిమాండ్ చేశారు.ఏడు ఫ్యాక్టరీ కార్మికులకు ఇవ్వాల్సిన బోనస్ ఇప్పటివరకు రాకపోవడంతో సోమవారం పర్మినెంట్ మరియు బేసిక్ ట్రేని కార్మికుల సమక్షంలో భయపు మనోహర్ రెడ్డి యజమాన్యం చే చర్చలు జరపడం జరిగింది. యాజమాన్యం నుండి ఎటువంటి సానుకూలత రాకపోవడంతో మెరుగైన బోనస్ చెల్లించాలని కోరుతూ కేశరం సిమెంట్ ఫ్యాక్టరీ గేటు వద్ద కార్మికుల మద్దతుతో రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు. ఈ నిరాహార దీక్షకు ఫ్యాక్టరీ మరియు మైన్స్ పవర్ ప్లాంట్లలో పర్మనెంట్ బేసిక్ ట్రైనింగ్ కార్మికులు యూనియన్ నాయకులు మెరుగైన బోనస్ సాధించేందుకు వారు తీసుకునే ప్రతి కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని కార్మికులు ప్రకటించారు. అలాగే యజమాన్యం ఒంటెద్దు పోకడ మాని వెంటనే కార్మికులకు బోనస్ ఇవ్వాలని మనోహర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు కార్మిక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ కక్షతోనే మంత్రి శ్రీధర్ బాబుపై అసత్య ఆరోపణలు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రాజకీయ కక్షతోనే మంత్రి శ్రీధర్ బాబు పై అసత్య ఆరోపణలు చేశారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో అన్నారు.కాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ ఒక్క డెలివరీ పక్రియా సరిగా లేక భూపాలపల్లి 100 పడకల ఆసుపత్రికి తరలించడం జరిగింది. అనంతరం ప్రసవం లో శిశువు మరణించడం చాలా బాధాకరం కాంగ్రెస్ పార్టీ పక్షాన వారికి సానుభూతి తెలియజేస్తున్నాం.పెద్దపల్లి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఈ సందర్భాన్ని రాజకీయ స్వలాభం కోసం మంత్రి శ్రీధర్ బాబు మీద అసత్య ఆరోపణలు చేస్తూ శవ రాజకీయాలు చేస్తూ పబ్బం గడిపేందుకు ప్రయత్నిస్తున్నాడని అన్నారు. మహిళా డాక్టర్ అయినటువంటి ఒక దళిత బిడ్డ వైద్య వృత్తిని ఎంచుకొని కష్టపడి చదివి డాక్టర్ అయ్యి మన మండలంలో వైద్య సేవలు అందిస్తూ అనునిత్యం రోగులకు అందుబాటులో ఉండాలని హాస్పటల్ దగ్గర్లోనే నివాసం ఉంటూ విధులు నిర్వహిస్తుంది ఇప్పటివరకు ఆ వైద్యురాలు 76 డెలివరీలు చేసి రెండు సార్లు ఉత్తమ వైద్యురాలిగా అవార్డు అందుకోవడం జరిగింది అటువంటి వైదరాలిపై రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగా శిశువు మరణానికి కారణం వైద్యురాలని ఆరోపణలు చేసి రోజు రోజుకి మి స్థాయిని మీరే దిగజార్చుకుంటున్నారు. వైద్యులు రోగుల ప్రాణాలు కాపాడడానికి శత విధాలుగా ప్రయత్నిస్తారు. మంత్రి శ్రీధర్ బాబు కేవలం 10 నెలలలోనే మంథని ప్రాంతాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారు దానికి మీరు మీ స్థానిక నాయకులు ఓర్వలేక మంత్రి మీద అలాగే ప్రజలకి అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు ఏ సమస్య వచ్చినా క్షణంలో పరిష్కరిస్తున్న శ్రీను బాబు పైన అసత్య ఆరోపణలు చేయడం మానుకోండి.మంథని ప్రాంతం లో మీరు బహుజన వాది అనే ముసుగులో నడిరోడ్డు మీద హత్యలు దళితులను కుల పేరుతో దూషించే చరిత్ర మీది అలాగే లాక్ అప్ డెత్ లు ఇసుక లారీల వలన వందల మంది మరణిస్తే ఏ ఒక్కరోజు ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడకుండా వారి కుటుంబాన్ని పరామర్శించకుండా ఈరోజు మీ అధికారం పోవడంతోనే మంథని ప్రజలు నన్ను శాశ్వతంగా మరిచిపోతారనే నెపం తో ఎక్కడ ఏ చిన్న సమస్య వచ్చినా దానిని భూతద్దంలో చూపించే ప్రయత్నం చేస్తూ మంత్రి శ్రీధర్ బాబు పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నావు మీకు ఏనాడు దళితుల పట్ల గానీ బహుజన పట్ల గాని ప్రేమ లేదు కేవలం నీ రాజకీయ స్వలాభం కోసం బహుజన వాదాన్ని వాడుకుంటావు మరోసారి మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు ల అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి ఎదగాలి..



**ది క్రైమ్ న్యూస్ ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రతినిధి నవంబర్ 4):** విద్యార్థులు మంచి గా చదివి ఉన్న స్థితి నుండి ఉన్నత స్థాయికి అధిరోహించాలని ,చదువుతో పాటు సంస్కారం కూడా ఎంతో ముఖ్యమని మధిర వనమా ట్రస్ట్ ఫౌండర్ వనమా వేణు గోపాలరావు వేణు గోపాలరావు ,ఖమ్మం జిల్లా ఆర్య వైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణ మూర్తి , ఖమ్మం జిల్లా ఆర్య వైశ్య మహాసభ కోశాధికారి నూకల వాసు ,వైరా మండల ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ లు విద్యార్థులకు సూచించారు.. వైరా ఆర్యవైశ్య మండల మహాసభ ఆధ్వర్యంలో..మధిర వనమా ట్రస్ట్ ఫౌండర్ వనమా వేణు గోపాలరావు వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ఫాడ్స్ పెన్నులు ఇతర పరీక్ష సామాగ్రి సోమవారం వితరణగా అందించారు .. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యసాధన దిశగా అడుగులు వేయాలని, విద్యతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మధిర వనమా ట్రస్ట్ ఫౌండర్ వనమా వేణు గోపాలరావు వేణు గోపాలరావు ,ఖమ్మం జిల్లా ఆర్య వైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణ మూర్తి , ఖమ్మం జిల్లా ఆర్య వైశ్య మహాసభ కోశాధికారి నూకల వాసు ,వైరా మండల ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్, చారుగుండ్ల లక్ష్మి నరసింహ మూర్తి, మిట్టపల్లి సత్యం బాబు , నూకల ప్రసాద్ ,రాయపుడి వెంకటేష్ , కొల్లా రాంబాబు ,సముద్రాల మురళీ కృష్ణ , వజినేపల్లి చక్రధర్ , పెనుగొండ ఉపేంద్ర రావు , స్థానిక స్కూల్ హెడ్ మాస్టర్ ,బోనగిరి సతీష్ , కొణతాలపల్లి నగేష్ ,చల్లా వెంకటరమణ ,దారా కృష్ణ , వజినేపల్లి రవి ,బోణాల సాయి నిఖిల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

# కెసిఆర్ ఎమ్మెల్యేల జీతాలు ఆపారు రైతుబంధు ఆపలేదు

- కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఓట్లు కావాలి...కానీ రైతుల ధాన్యం వద్దా? - హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతుంది - ఐకెపిలో 15 రోజుల నుంచి వడ్లు కొనడం లేదు



**కమలాపూర్ ది క్రైమ్ న్యూస్ :** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఓట్లు కావాలి, రైతుల ధాన్యం అవసరం లేదా? అని బి ఆర్ ఎస్ పార్టీ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విమర్శించారు. సోమవారం కమలాపూర్ మండలంలో ఐకెపి సెంటర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కమలాపూర్ లో ఐకెపి సెంటర్ లో రైతులు ధాన్యం తీసుకువచ్చి 15 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు కొనకపోవడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రైతులను అన్ని విధాల ఆదుకుంటామని చెప్పి ఇప్పుడు నట్టేట ముంచేస్తుందన్నారు. సంవత్సరానికి మూడుసార్లు రైతుబంధు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందన్నారు. రైతులకు రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం 40% మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసిందని 60% రైతు రుణమాఫీ ఇప్పటివరకు కాలేదన్నారు. సన్నవడ్లు పండిస్తే 500 బోనస్ ఇస్తామని చెప్పి, ఇప్పుడు కొనుగోలు సమయంలో పలు ఆంక్షలు పెట్టి ఎగరగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో బోనస్ విషయంలో సన్నవడ్లు, దొడ్డు వడ్లు అని చెప్పలేదని అన్నారు. 30 రకాల సన్నవడ్లు రైతులు పండిస్తే కేవలం 18 రకాల వడ్లనే బోనస్ ఇస్తామని చెప్పడంతో రైతులు తీవ్ర అసహనంగా ఉన్నారన్నారు. సన్న వడ్లను గుర్తించేందుకు కొత్తగా మిషన్లు తీసుకువచ్చి దానిలో ఒక గింజను వేసి నిర్ధారించడం ఎంతవరకు సరైందని ఆయన అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో 90% దొడ్డు వడ్లనే పండిస్తారని అన్నారు. రైతులను రుణమాఫీ, బోనస్, రైతు బీమా, రైతు భరోసా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దిగముంచిందన్నారు. రైతులు ప్రభుత్వానికి అమ్మిన వడ్లకు కూడా డబ్బులు ఇస్తారో లేదో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇప్పటివరకు మక్కల కొనుగోలు సెంటర్ కూడా ఏర్పాటు చేయలేదని, అలాగే పత్తి పండించిన రైతులకు కూడా 7000 నుంచి 7500 ఇస్తామని చెప్పిన ప్రభుత్వం కనీసం 5000 కూడా ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఇప్పటివరకు ఏ ఐకెపి కొనుగోలు సెంటర్లో ఒక గింజ కూడా కొనలేదని దీనిపై చర్చకు సిద్ధమని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు రైతులపై ఎనలేని ప్రేమ ఉందని, అందుకే 10 సంవత్సరాల పాలనలో రైతుకే అధిక ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. కరోనా సమయంలో కూడా 5000 కోట్ల నష్టం వస్తుందని తెలిసినప్పటికీ ప్రతి గింజను కొనుగోలు చేశారని రైతులకు గుర్తు చేశారు. కరోనా సమయంలో ఎమ్మెల్యేల జీతాలు ఆపారే తప్ప రైతుబంధు ఆపలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హుజురాబాద్ నియోజకవర్గం లోని రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను వెంటనే కొనుగోలు చేయాలని పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సమావేశంలో మాజి జడ్పీటీసీ సభ్యులు కళ్యాణి లక్ష్మణ్ రావు, నవీన్ కుమార్, సింగిల్ విండో వైస్ చైర్మెన్ ఇంద్రసేనారెడ్డి, కేడీసీసీ డైరెక్టర్ పోరండ్ల కృష్ణప్రసాద్, కమలాపూర్ మాజీ సర్పంచ్ కట్కూరి విజయ తిరుపతి రెడ్డి , కమలాపూర్ మాజీ ఎంపీటీసీలు అశోక్ మెండు రమేష్ ,మాట్లా వెంకటేశ్వర్లు , కమలాపూర్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మరియు ఇతర గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వెంకట్రావు పల్లె టు పొత్తూర్ మీదుగా గన్నేరువరం బస్సు నడపాలి: అల్లూరి శ్రీనాథ్ రెడ్డి



కరీంనగర్ టౌన్, నవంబర్4(ది క్రైమ్ న్యూస్) కరీంనగర్ డిపో మేనేజర్ కి రాష్ట్ర యూత్ సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కరీంనగర్ నుంచి వెంకట్రావుపల్లి మీదుగా పొత్తూరు - గన్నేరువరం మైలారం,ఖాసీంపేట,పారువెళ్ల, గ్రామాల మీదుగా ప్రతిరోజు సాయంత్రం 5:30 ని. రాత్రి 8:30 ని. బస్సు సర్వీస్ సౌకర్యం ఉండేది ఇట్టి సర్వీస్ గత రెండు రోజుల నుండి బందు చేయడం వల్ల ఉదయం రాత్రి పూట ఈ బస్సు నుండి జిల్లాలకు ప్రయాణం చేసే విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది ఎదురవుతుందని, వీరందరి బాధను దృష్ట్యా తమ బాధను పరిగణంలోకి తీసుకొని ఇట్టి సర్వీసును పునర్ధించాలని కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, గన్నేరువరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసీ చైర్మన్ ను సన్మానం చేసిన యూత్ నాయకులు



**తొర్రూరు, ది క్రైమ్ న్యూస్ :**తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన హనుమాండ్ల తిరుపతి రెడ్డిని సోమవారం డివిజన్ కేంద్రంలోని పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఎంసీ చైర్మన్ గా తిరుపతి రెడ్డి రైతులకు సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం గుర్తించి చైర్మన్ నియమించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల యువజన అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ యాదవ్, పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్, పెద్దవంగర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హరికృష్ణ గౌడ్, కోడకండ్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యాకన్న యాదవ్, తొర్రూరు టౌన్ అధ్యక్షులు బసన బోయిన మహేష్ యాదవ్, దేవరుప్పుల మండల యువజన కాంగ్రెస్ నాయకులు వెంకన్న యాదవ్,జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు అభిరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని అమరావతిలో వేగంగా నిర్మాణాలు

- సిఆర్‌డిఏ అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష - టెక్నికల్ కమిటీ నివేదిక ఆధారంగా ముందుకు వెళ్లాలని నిర్ణయం - వివరాలు వెల్లడించిన మంత్రి నారాయణ

**అమరావతి:** రాజధాని అమరావతిలో నిలిచిపోయిన నిర్మాణాలను ముందుకు తీసుకుని వెళ్లాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ 39వ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నిలిచిపోయిన అమరావతి రాజధాని నిర్మాణాలపై ఏర్పాటైన టెక్నికల్ కమిటీ ఇచ్చిన నివేదికపై చర్చించారు. 2019లో వైకాపా ప్రభుత్వం పనులు నిలిపివేయడంతో వచ్చిన ఇబ్బందులను అధ్యయనం చేసి టెక్నికల్ కమిటీ నివేదిక ఇచ్చింది. రాజధాని నిర్మాణానికి టెండర్లు పొందిన సంస్థలతో వివాదాలు పరిష్కరించేందుకు, మళ్లీ పనులు ప్రారంభించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ పలు సూచనలు చేసింది. కమిటీ సూచనలు, అదనపు ఆర్థిక భారం వంటి అంశాలపై సీఆర్డీఏ సమావేశంలో చర్చించారు. గత ప్రభుత్వం రాజధాని పేరుతో మూడుముక్కలాట ఆడిందని మంత్రి నారాయణ అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని అమరావతి పనులను వేగవంతం చేశామని చెప్పారు. ప్రపంచంలోని ఐదు ముఖ్యమైన నగరాల్లో ఒకటిగా అమరావతి నిలిచేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి నారాయణ మాట్లాడారు. జులై 24న చీఫ్ ఇంజినీర్లతో సాంకేతిక కమిటీ వేశాం. 2014-19 సమయంలో టెండర్ ఇచ్చిన పనుల గడువు ముగిసింది. పనులకు సంబంధించి చీఫ్ ఇంజినీర్ల కమిటీ అక్టోబరు 29న నివేదిక ఇచ్చింది. అన్ని పనులకు సంబంధించి డిసెంబర్ చివరిలోగా టెండర్లు పిలవాలని ఆదేశించాం. మూడేళ్లలో పనులు పూర్తి కావాలని సీఎం ఆదేశించారు. ప్రపంచ బ్యాంకు రూ.15వేల కోట్ల రుణం ఇస్తుంది. మంత్రులు, జడ్జిలు, ఇతర బంగ్లాలకు రూ.41 వేల కోట్లకు టెండర్లు పిలుస్తాం. రూ.30వేల కోట్ల టెండర్లకు సంబంధించి పనులు మొదలయ్యాయి. నీరుకొండ, కృష్ణాయపాలెం, శాఖమూరి వద్ద రిజర్వాయర్ నిర్మాణం చేపడతాం. ఉండవల్లి వద్ద 7,350 క్యూసెక్కులు పంపింగ్ చేసేలా ఏర్పాట్లు చేస్తాం. ఇంజినీర్ల కమిటీ నివేదిక




ప్రకారం సీఆర్‌డీఏ ముందుకెళ్తుందని నారాయణ తెలిపారు. సిఎం, డిప్యూటి సిఎంలు ఆయా శాఖలపై పూర్తిగా స్వేచ్ఛగా మాట్లాడే అవకాశం ఉందని, పవన్ వ్యాఖ్యలను సమర్థిస్తూ అన్నారు.

## లేబర్ కార్డు కలిగి ఉన్న వారికి శిక్షణ తరగతులు



**ముత్తారం.నవంబర్.04.(ది క్రైమ్ న్యూస్):**
ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాంపూర్ గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో లేబర్ కార్డు ఉన్నవారికి నేషనల్ అకాడమిక్ ఆఫ్ ఆధ్వర్యంలో సోమవారం శిక్షణ తరగతులను నిర్వహించారు.లేబర్ కార్డు కలిగి ఉన్న వివిధ రంగాల కార్మికులకు నేషనల్ అకాడమిక్ ఆఫ్ ఎడి గోలి రమేష్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు.పనిలో మెళకువలను తెలియజేస్తూ పనిలో నైపుణ్యులుగా మెరుగు పరిచేలా తీర్చిదిద్దేందుకు కార్మికులకు ఈ శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.అనంతరం ఫ్లోబోటోమిస్ట్ మెరుగు రమ్య 16 మంది కార్మికులకు ఉచితంగా 50 రకాల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రైనర్ శ్రీనివాస్, తదితరులున్నారు.

## కొదుమూరు నరసింహాస్వామి మృతికి నివాళులు

### నేత్ర నిధికి కళ్ళు దానం చేసిన కుటుంబ సభ్యులు..

ది క్రైమ్ న్యూస్ ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రతినిధి నవంబర్ 4 ):



వైరా మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య నగర్ నివాసి వ్యాపారి కొదుమూరు నరసింహాస్వామి సోమవారం గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. మృతునికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు. మరణ సమాచారం తెలియగానే సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, వైరా పట్టణం, రూరల్ కార్యదర్శులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు కొదుమూరు నరసింహాస్వామి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వీరితోపాటు మండల కార్యదర్శివర్గ సభ్యులు బొంతు సమత, మండల కమిటీ సభ్యులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, సీనియర్ నాయకులు మల్లెంపాటి ప్రసాదరావు, వర్తక సంఘం అధ్యక్షుడు వనమా విశ్వేశ్వరరావు, మధు కళాశాల ప్రిన్సిపాల్ నక్కా రాంబాబు, శీలం వెంకటనారాయణ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు, బంధువులు, స్నేహితులు తదితరులు నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులు మృతుని నేత్రాలను ఖమ్మం నేత్రనిదికి ధానం చేశారు.

## తూకంలో తేడా వస్తే సహించేది లేదు: పెద్దపల్లి ఎమ్మెల్యే



**సుల్తానాబాద్, నవంబర్ 04( ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం నారాయణరావుపల్లి, గొల్లపల్లి, సాంబయ్యపల్లి గ్రామాల్లో ఐకేపి, సింగిల్ విండో ద్వారా ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ధాన్యం తూకంలో తేడా వస్తే సహించేది లేదని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎన్పిడిసిఎల్ ఉప్పల్ గ్రామంలో పోలం బాట కార్యక్రమం

### తెలంగాణ ఎన్పీడీసీఎల్ ఏడిఈ వంశీ ఆధ్వర్యంలో




**కమలాపూర్ ది క్రైమ్ న్యూస్ :** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని తెలంగాణ ఎన్పీడీసీఎల్ ఏడిఈ వంశీ ఆధ్వర్యంలో ఉప్పల్ గ్రామంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు,దీని ముఖ్య ఉద్దేశం... రైతులు వారి పొలాల వద్ద స్టార్టర్లు, ఫీజులు, స్టార్ట్ డబ్బాలు నాణ్యతగా ఉండేలా చూసుకోవాలి.. భద్రతా ప్రమాణాలను పాటించాలని అలాగే లో ఓల్టేజి సమస్య రాకుండా ప్రతి రైతులు కెపాసిటర్ లను అమర్చుకోవడం తప్పనిసరి అని చూపించారు... విద్యుత్ పరంగా ఏమన్నా సమస్యలు ఉంటే మీ యొక్క విద్యుత్ అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలి అలాగే రైతులు మరియు పశువులు విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా చూసుకోవాలి ఎక్కడైనా ప్రమాదం సంభవించే చోటు ఉంటే మీ అధికారులకు వెంట వెంటనే తెలపాలి అన్నారు. ఈకార్యక్రమం లో ఏడిఈ వంశీ కమలాపూర్ సంపత్ రెడ్డి , ఎల్ ఐ సురేందర్, ఎల్ ఎం విజేందర్,మహేందర్, సునీల్ సెక్షన్ విద్యుత్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు , రైతులు సంఖ్యలో పాల్గొన్నారు..

# స్త్రీలకు గండం...
# అండాశయ క్యాన్సర్



***ఒవేరియన్ (అండాశయ) క్యాన్సర్ స్త్రీలలో వచ్చే క్యాన్సర్లలో మూడో స్థానంలో ఉంటుంది. రొమ్ము క్యాన్సర్‌ది మొదటి స్థానం కాగా రెండో స్థానంలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ఆక్రమించాయి. ఇక అండాశయ క్యాన్సర్ లక్షణాలు అంత త్వరగా బయటపడవు. పైగా ఇది చాపకింద నీరులా శరీరంలో ఇతర భాగాలకు వ్యాపిస్తుంది. కాబట్టి, దీన్ని నిశ్శబ్ద హంతకిగా పేర్కొంటారు. ఈ క్యాన్సర్ మొదటి, రెండో దశల్లో స్వల్ప లక్షణాలు ఉండటంతో రోగులు వాటిని పెద్దగా పట్టించుకోరు. 60 నుంచి 70 శాతం మంది వ్యాధి ముదిరిన తర్వాతనే వైద్యు లను ఆశ్రయిస్తుంటారు. దీంతో చాలామంది ఈ వ్యాధికి గురై తమ ఆరోగ్యాన్ని మరణం అంచులకు తీసుకెళ్తున్నారు. ఈ నేపథ్యంలో అండాశయ క్యాన్సర్ గురించి అవగాహన కలిగి ఉండాలి...***

అండాశయాల్లో క్యాన్సర్ కణాలు అపరిమితంగా పెరిగిపోయి పక్కన ఉన్న కణజాలానికి, ఇతర భాగాలకు వ్యాపించడాన్ని అండాశయ క్యాన్సర్ అంటారు. అండాశయాలు స్త్రీలలో గర్భాశయానికి రెండు వైపులా బాదం పప్పు పరిమాణంలో ఉంటాయి. ఇవి అండాల ఉత్పత్తితోపాటు ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్ అనే హార్మోన్లను విడుదల చేస్తాయి. ఈ హార్మోన్లే స్త్రీలలో నెలసరికి దోహదపడతాయి. ఇవి సక్రమంగా విడుదలైనంత కాలం సంతాన లేమి, ఇతర గైనిక్ సమస్యలు దరిచేరవు. ఇక స్త్రీలకు ప్రమాదకరంగా పరిణమించే అండాశయ క్యాన్సర్ వంశ పారంపర్యంగా వచ్చే అవకాశం కూడా ఉంది. అయితే, ఇలా జరగడానికి కేవలం 5 నుంచి 10 శాతం అవకాశం మాత్రమే ఉంటుంది. మిగిలిన 90 శాతానికి కచ్చితమైన కారణాలను వివరించలేం. కుటుంబ నేపథ్యం ఉంటే రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్లకు ఒకే జన్యువు కారణమవుతుంది. దాన్ని బ్రాకా జన్యువుగా పిలుస్తారు. ఈ జన్యువు ఉన్నవారిలో రొమ్ము లేదా అండాశయ క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువ. అందుకని వంశంలో లేదా కుటుంబంలో ఎవరికైనా రొమ్ము క్యాన్సర్ గానీ, అండాశయ క్యాన్సర్ గానీ ఉంటే ఆ కుటుంబసభ్యులకు ఈ క్యాన్సర్లు వచ్చే అవకాశం 5 నుంచి 10శాతం వరకు ఉండొచ్చు. బ్రాకా జన్యువులో బ్రాకా-1, బ్రాకా-2 అని రెండు రకాలు ఉంటాయి. బ్రాకా-1: ఇది రొమ్ము, అండాశయానికి సంబంధించింది. ఇది ఉన్నవారిలో రొమ్ము, అండాశయ క్యాన్సర్లు వచ్చే అవకాశాలు అధికం. బ్రాకా-2: ఇది రొమ్ము, అండాశయంతోపాటు స్త్రీ, పురుషుల్లో పాంక్రియాటిక్ క్యాన్సర్, పురుషుల్లో ప్రొస్టేట్ క్యాన్సర్లకు కారణం అవుతుంది. కాబట్టి, కుటుంబ నేపథ్యం ఉన్నవారికి బ్రాకా పరీక్ష చేయించడం ఉత్తమం. ఈ పరీక్షలో బ్రాకా పాజిటివ్ వస్తే క్యాన్సర్ ముప్పు తగ్గించే సర్జరీలను ముందస్తుగా చేసి, రెండు అండాశయాలను తొలగించడం జరుగుతుంది.

**అండాశయ క్యాన్సర్ మూడు రకాలు....**

అండాలు, స్త్రీ హార్మోన్లయిన ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్‌లను ఉత్పత్తి చేసే అండాశయాలలో అపరిమితంగా పెరిగే కణాల ఆధారంగా అండాశయ క్యాన్సర్ మూడు రకాలు. **అవి:** 1. ఎపిథీలియల్ ఒవేరియన్ క్యాన్సర్: 90శాతం వరకు వయసు పైబడిన స్త్రీలలో వస్తుంది.

2. జెర్మ్ సెల్ ఒవేరియన్ క్యాన్సర్: ఈ కణాలు అండాల నుంచి పుడతాయి. యుక్త వయసు అమ్మాయిలలో ఈ క్యాన్సర్ తలెత్తుతుంది.

3. స్ట్రోమల్ ఒవేరియన్ క్యాన్సర్: ఈ కణాలు అండాలలో హార్మోన్లు ఉత్పత్తి అయ్యే చోట తయారవుతాయి. స్త్రీలలో ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్ హార్మోన్లు చాలా ఎక్కువగా, దీర్ఘకాలికంగా విడుదలవుతూ ఉంటే ఈ క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువ.

స్త్రీలలో వచ్చే క్యాన్సర్లలో అండాశయ క్యాన్సర్ 3వ స్థానంలో ఉంది. పైన పేర్కొన్న 3 రకాలే కాకుండా ఇంకా ఉప రకాలు ఉంటాయి. స్త్రీలలో 50ఏళ్లు పైబడిన తర్వాత ఎక్కువగా కనిపించే అండాశయ క్యాన్సర్‌ను నిశ్శబ్ద హంతకిగా పేర్కొనవచ్చు. లక్షణాలు ఆలస్యంగా బయటపడతాయి కాబట్టి వ్యాధి ముదిరిన తర్వాతే రోగులు డాక్టర్లను సంప్రదిస్తుంటారు. ఇలా ఎందుకు జరుగుతుందంటే%% అండాశయాలు పొత్తికడుపులో చాలా లోపలికి ఉంటాయి. కాబట్టి లక్షణాలు చాలా ఆలస్యంగా వెలుగుచూస్తాయి. అంతేకాకుండా అజీర్తి, యూరినరీ ఇన్ఫెక్షన్స్ వంటి లక్షణాలను సాధారణ సమస్యలుగా భావించే అవకాశం ఉంటుంది. తొలిదశలో ఈ లక్షణాలు అంత తీవ్రంగా లేకపోవడం వల్ల ఈ క్యాన్సర్‌ను గుర్తించడం అంత సులువు కాదు. అండాశయ క్యాన్సర్‌గా అనుమానించడానికి కొన్ని లక్షణాలు బయటపడవచ్చు.

**లక్షణాలు:**

కడుపు ఉబ్బరంగా, నొప్పిగా ఉండటం. అజీర్తి, వికారం, తేన్పులు తదితర జీర్ణసంబంధ సమస్యలు. యోని స్రావాలు అసాధారణంగా ఉండటం. మూత్రం ఎక్కువగా లేదా తరచుగా రావడం. అలసట, జ్వరం. ఎక్కువగా లేదా అంతకుముందులా ఆహారం తీసుకోకపోవడం. కొంచెం తినగానే కడుపు నిండినట్టు ఉండటం. ఊపిరి కష్టంగా ఉండటం. కలయిక కష్టంగా అనిపించడం. వెన్నునొప్పి లేదా నడుము నొప్పిగా అనిపించడం. అకస్మాత్తుగా బరువు పెరగడం లేదా తగ్గడం. నెలసరి సక్రమంగా లేకపోవడం. ముందస్తు పరీక్షల్లో బ్రాకా పాజిటివ్ రావడంతో ప్రముఖ హాలీవుడ్ నటి ఏంజెలినా జోలి ముందుజాగ్రత్తగా తన రెండు రొమ్ములు తొలగించుకుని రీకన్‌స్ట్రక్షన్ చేయించుకున్నారు. దీనివల్ల రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉంటుంది.

**వీరిలో ఎక్కువ...**

కుటుంబ నేపథ్యం కలిగిన స్త్రీలలో. పిల్లలు కలగని వారు. సంతానం కోసం అధిక మోతాదులో మందులు వాడిన వారిలో. హార్మోన్ రిప్లేస్‌మెంట్ థెరపీని దీర్ఘకాలికంగా తీసుకున్న వారు. కొవ్వు పదార్థాలు, మాంసాహారం ఎక్కువగా తీసుకునే వారిలో.



**వ్యాధి నిర్ధారణ ఇలా....** అనుమానిత లక్షణాలు ఉంటే అల్ట్రా సౌండ్‌లో సీఏ-125 మార్కర్ పరీక్ష చేయిం చుకోవాలి. దీంతోపాటు రక్త పరీక్షలు, పాప్ టెస్ట్ తదితర పరీక్షలతోపాటు సీటీ-స్కాన్, ఎంఆర్ఐ వంటివి కూడా అవసరమవుతాయి. రొమ్ము క్యాన్సర్‌కు కారణమయ్యే బ్రాకా జీన్ మ్యుటేషన్‌లో తేడాలు ఉన్నప్పుడు ఈ క్యాన్సర్ పరీక్షలు 25 ఏళ్ల వయసు నుంచి చేయించుకోవడం ఉత్తమం. మెనోపాజ్ దశకు ముందు నుంచే ఈస్ట్రోజన్ హార్మోన్‌ను మాత్రమే 5 నుంచి 10 ఏళ్ల కంటే ఎక్కువగా తీసుకుంటే ఈ క్యాన్సర్ వచ్చే ముప్పు పెరగవచ్చు. ప్రొజెస్టిరాన్ హార్మోన్ కాంబినేషన్‌లో ఈస్ట్రోజన్ తీసుకుంటే ఆ ముప్పు కొంతవరకు తగ్గేందుకు ఆస్కారం ఉంది. అన్ని క్యాన్సర్లలో లాగే అండాశయ క్యాన్సర్‌లోనూ 4 దశలు ఉంటాయి.

1వ దశ: వ్యాధి ఒకటి లేదా రెండు అండాశయాలకు మాత్రమే పరిమితమవుతుంది

2వ దశ: గర్భాశయానికి వ్యాప్తి చెందుతుంది.

3వ దశ: అండాశయాలు, గర్భాశయంతోపాటు లింఫ్ నాళాలు, పొత్తికడుపు లైనింగ్‌కు వ్యాపిస్తుంది. 4వ దశ: పైవాటితోపాటు శరీరంలో ఇతర అవయవాలకు సోకుతుంది.

**సర్జరీ థెరపీలతో చికిత్స...** వ్యాధి దశల ఆధారంగా సర్జరీ చేయడం, థెరపీలు వంటి చికిత్స ఇవ్వాల్సి ఉంటుంది. థెరపీలు ఎంతకాలం ఇవ్వాలో కూడా వ్యాధి ఉన్న దశపైనే ఆధారపడి ఉంటుంది. కుటుంబ నేపథ్యం ఉండి, బ్రాకా పాజిటివ్ వచ్చిన వారు పిల్లలు పుట్టిన తర్వాత ముందుజాగ్రత్తగా అండాశయాలను తొలగించుకోవచ్చు. ఒకవేళ క్యాన్సర్ ఉన్నట్టు నిర్ధారణ జరిగితే సర్జరీ, హైపెక్ కీమో థెరపీ చేస్తారు. హైపెక్ అనేది అత్యాధునిక చికిత్సా విధానం. ఇందులో సర్జరీ పూర్తయిన వెంటనే 41- 43 డిగ్రీల ఉష్ణోగ్రతతో కీమో ఇస్తారు. ఈ అండాశయ క్యాన్సర్ చికిత్స తర్వాత మళ్లీ 40 శాతం మందిలో తిరగబెట్టేందుకు ఆస్కారం ఉంది. అప్పుడు కూడా కీమో థెరపీతోనే చికిత్స అందిస్తారు. కొన్ని సందర్భాల్లో ఒక ప్రదేశంలోనే ఆలస్యంగా వస్తే రెండోసారి కూడా సర్జరీ చేయవచ్చు. మనోబలంతో ఉంటే మంచి ఫలితాలు, మెరుగైన జీవితాన్ని పొందడం సాధ్యమే.

**డా. గీతా నాగశ్రీ, సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్**

## అవని

# మెగ్నీషియం...
# మెగా ప్రయోజనం!



మారుతున్న జీవనశైలి.. మనిషిని మంచాన పడేస్తున్నది. అవసరమైన పోషకాలు లేక.. శరీరం రోగాల పుట్టగా మారుతున్నది. చీటికీమాటికీ ఇన్ఫెక్షన్ల బారిన పడుతున్నది. ముఖ్యంగా, 'మెగ్నీషియం' లోపంతో నవతరం తీవ్రంగా ఇబ్బంది పడుతున్నది. రోజువారీ జీవితంలో కీలకపాత్ర పోషించే మెగ్నీషియం.. మనిషి శరీరంలో జరిగే సుమారు 300 రకాల రసాయనిక చర్యల్లో కీలకపాత్ర పోషిస్తుంది. అలాంటి మెగ్నీషియం లోపిస్తే.. తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ లెక్కల ప్రకారం.. ప్రతిరోజూ పురుషులకు 400 మి.గ్రా., మహిళలకు 300 మి.గ్రా. మెగ్నీషియం అవసరమవుతుంది. రోజువారీగా తీసుకునే ఆహారం ద్వారా ఇది శరీరానికి అందుతుంది. అయితే, శరీరానికి తగినంత మెగ్నీషియం అందకపోతే.. మనిషిలో అనేక లక్షణాలు కనిపిస్తాయి. వీటిని ముందుగానే గుర్తించి, వైద్యుణ్ని సంప్రదిస్తే మంచిది. శరీరంలో మెగ్నీషియం తగినంత పరిమాణంలో ఉంటేనే.. హృదయ స్పందనలు సక్రమంగా సాగుతాయి. లేకుంటే.. హార్ట్‌రేట్ రూటు మారుతుంది. గుండె దడగా అనిపిస్తుంది. ఊపిరి పీల్చుకోవడంలోనూ ఇబ్బంది కలుగుతుంది. వికారంగా అనిపించినా, ఆకలి లేకపోయినా.. మీ శరీరంలో మెగ్నీషియం లోపం ఉన్నట్టే! జీర్ణాశయం సజావుగా పనిచేయడంలోనూ మెగ్నీషియం పాత్ర ఉంటుంది. శరీరంలో మెగ్నీషియం తగ్గితే.. జీర్ణ సమస్యలకు దారితీస్తుంది. శరీరంలో తగినంత మెగ్నీషియం లేకుంటే.. కంటి సమస్యలూ చుట్టుముడతాయి. కళ్ల మంట, కళ్ల నుంచి నీరుకారడం లాంటి సమస్యలు కనిపిస్తాయి. కండరాల ఆరోగ్యం, పనితీరులో మెగ్నీషియం కీలకంగా వ్యవహరిస్తుంది. ఇది శరీరంలో తగినంతగా లేకపోతే తీవ్రమైన కండరాల నొప్పి, తిమ్మిరి వేధిస్తాయి. మెగ్నీషియం లోపం.. మనిషికి నిద్రను దూరం చేస్తుంది. నిద్రలేమితో పాటు తలనొప్పి, చికాకు ఇబ్బంది పెడుతాయి. ఎముకలు, నరాలు ఆరోగ్యంగా ఉండాలన్నా, వాటి పనితీరు బాగుండాలన్నా.. కావాల్సినంత మెగ్నీషియం ఉండాల్సిందే! కాల్షియం కూడా చాలా అవసరం. ఈ ఖనిజాలలో అసమతుల్యత కండరాల తిమ్మిరి, కండరాల నొప్పికి కారణమవుతుంది. కాల్షియం, మెగ్నీషియం రెండిటినీ సమతుల్యంగా ఉంచుకోవడం చాలా అవసరం.


**ఆహారంతో అందిద్దాం..**

మెగ్నీషియం లోపం ఉన్నవారు రోజువారీ ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవాలి. గుమ్మడి గింజలు, పాలకూర, బచ్చలికూర, అరటిపండ్లు, నల్ల జీలకర్ర, పల్లీలు, బ్రౌన్ రైస్, సాల్మన్ చేపల్లో మెగ్నీషియం ఎక్కువగా దొరుకుతుంది. జీడిపప్పు, బాదంపప్పు, అవకాడో, నట్స్, బ్రౌన్ రైస్, తృణధాన్యాలు, బీన్స్, పప్పు దినుసులు, పచ్చి బఠానీలు, శనగలు, పాలు, పెరుగు, సోయా ఉత్పత్తుల్లోనూ మెగ్నీషియం లభ్యమవుతుంది. బెర్రీలు, అంజీర్, బ్రకోలీ, క్యాబేజీ, మొలకలలోనూ మెగ్నీషియం పుష్కలంగా లభిస్తుంది. ఇక శరీరంలో మెగ్నీషియం తక్షణమే ఉత్పత్తి కావాలంటే.. ఒక కప్పు కాఫీ తాగడమో.. ఒక డార్క్ చాక్లెట్ తినడమో చేయాలి.

# డబుల్ చిన్ తగ్గాలంటే...
## ఈ వ్యాయామం చేయండి..!




డబుల్ చిన్‌తో చాలా మంది ఇబ్బంది పడుతుంటారు. కొన్ని వ్యాయామాలు డబుల్ చిన్ తొలగిం చడానికి సహాయపడతాయి. అమ్మాయిలే కాదు అబ్బాయిలు డబుల్ చిన్ కారణంగా ఇబ్బంది పడుతూ ఉంటారు. డబుల్ చిన్ ముఖ వర్చస్సును దెబ్బతీస్తుంది. గడ్డం దగ్గర ఎక్స్‌ట్రా లేయర్ కనిపించే ఈ డబుల్ చిన్ కారణంగా చాలా మంది నామోషీగా ఫీల్ అవుతూ ఉంటారు. డబుల్ చిన్ రావడానికి బరువు పెరగడం, వంశపారంపర్యం, వయస్సు పెరగడం కారణం కావచ్చు. డబుల్ చిన్ తగ్గించి.. మీ ముఖ వర్చస్సును తిరిగి పెంపొందించుకోవడానికి కొన్ని వ్యాయామాలు సహాయపడతాయి. అవేంటో తెలుసుకోవాలంటే.. ఈ స్టోరీ చదివేయండి. స్ట్రెట్‌గా నిలబడి తలను వెనక్కి వంచి.. సీలింగ్ చూస్తూ ఉండండి. దాన్ని దాన్ని ముద్దాడినట్లు పెదాలతోపాటు, గడ్డాన్ని ముందుక చాపాలి. ఇలా అయిదారు సెకన్లు ఉండాలి. తర్వాత సాధారణ స్థితికి రావాలి. ఇలా పది, పదిహేనుసార్లు చేయాలి. తలను వెనక్కి వంచి.. పై కప్పు చూస్తూ ఉండాలి. నోరు పెద్దగా తెరిచి ఒకటి నుంచి అయిదు వరకు మనసులో లెక్కపెడుతూ నాలుకను మెల్లిగా బయటకు సీలింగ్ వైపునకు పెట్టాలి. ఆ తర్వాత తిరిగి అయిదు లెక్కపెడుతూ లోపలికి తీసుకోవాలి. ఇలా పది సార్లు చేయాలి. స్ట్రాట్‌గా నిలబడాలి. ఇప్పుడు గడ్డాన్ని ఛాతీకి తగిలేలా వంచి.. మెల్లిగా తలను కుడివైపు తిప్పాలి. ఈ పొజిషన్‌లో ఐదు సెకన్ల పాటు ఉండి యథాస్థానానికి రావాలి. ఇలా ఎడమవైపు కూడా చేయాలి. ముందుగా స్ట్రెట్‌గా నిలబడాలి. ఆ తర్వాత తలను ఎడమ వైపు తిప్పి, ఓ పదిసెకన్లు ఆ పొజిషన్‌లో ఉంచాలి. ఆ తర్వాత సాధారణ స్థితికి రండి. అదేవిధంగా కుడి వైపు చేయండి. ఇప్పుడు తలను కిందకు వంచి వీలై నంత వరకు కుడి వైపునకు ఓసారి... ఎడమ వైపునకు మరోసారి తిప్పాలి. ఇప్పుడు మామూలు స్థితికి రావాలి. ఇలా రెండు మూడు సార్లు చేసి.. రెస్ట్ తీసుకోండి. ఇప్పుడు మెల్లగా తలను పైకెత్తుతూ మొత్తం వెనక్కి వంచాలి. ఈ స్థితిలో ఉంటూ నోరు తెరుస్తూ, మూస్తూ ఉండా లి... ఇలా పదిసార్లు చేయాలి. ఆ తర్వాత సాధారణ స్థితికి రండి.



ఇప్పుడు తలను కుడివైపునకు కాస్త ఎత్తులో తిప్పి నోటిని తెరుస్తూ మూస్తూ పదిసార్లు చేయాలి. ఆ తర్వాత సాధారణ స్థితికి రావాలి. ఇప్పుడు రెండో వైపు రిపీట్ చేయండి. ఇది చేశాక మామూలు పొజిషన్‌కు వచ్చేయాలి. రోజూ ఇలా చేస్తే.. గడ్డం కింద కొవ్వు కరుగుతుంది. మెడ గుండ్రంగా, నెమ్మదిగా కొద్ది సమయం పాటు తిప్పడం, పైకి-కిందకు కదిలించడం.. వంటి చిన్న చిన్న వ్యాయామాలు చేసినా గడ్డం కింద కొవ్వు కరుగుతుంది. ఎక్కువగా నవ్వడం, మాట్లాడటం వల్ల కూడా ముఖ కండరాలకు చక్కని వ్యాయామం అందుతుంది. తద్వారా డబుల్ చిన్ సమస్యను తగ్గించుకోవచ్చు.

# థైరాయిడ్ పేషెంట్స్ కచ్చితంగా తినాల్సిన..

# అయోడిన్ రిచ్ ఫుడ్స్..!



ప్రస్తుతం థైరాయిడ్ సమస్యతో బాధపడేవారి సంఖ్య ఎక్కువవుతోంది. థైరాయిడ్ పేషెంట్స్ అయోడిన్ రిచ్ ఫుడ్స్ తీసుకుంటే మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. థైరాయిడ్ సమస్య.. ఇది ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలను ప్రభావితం చేస్తుంది. థైరాయిడ్ గ్రంథి సాధారణ పనితీరుకు అంతరాయం కలిగిస్తుంది. థైరాయిడ్ సమస్యను నిర్లక్ష్యం చేస్తే.. గుండె, మెదడు, లివర్, కిడ్నీ, చర్మంతో సహా వివిధ అవయవాలపై హానికర ప్రభావం పడే ప్రమాదం ఉంది. థైరాయిడ్ గ్రంథి నుంచి విడుదలైన హార్మోన్లు రక్తప్రవాహంలో కలిసి చాలా కీలకమైన జీవక్రియలను నిర్వహిస్తుంటాయి. శ్వాసవ్యవస్థ, సంతానోత్పత్తి వ్యవస్థ, గుండె, నాడీ, జీర్ణవ్యవస్థ... ఇలా చాలా వాటిపై థైరాయిడ్ హార్మోన్ ప్రభావం ఉంటుంది. హార్మోన్ ఉత్పత్తిలో అసమతుల్యత థైరాయిడ్ రుగ్మతల లక్షణాలకు దారి తీస్తుంది. థైరాయిడ్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి.. ఆహారంపై శ్రద్ధ పెట్టడం చాలా ముఖ్యం.?

**థైరాయిడ్ ఉంటే.. ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి..?**




**సీవీడ్..** కెల్ప్, నోరి, కొంబు వంటి సీవీడ్స్‌లో అయోడిన్ పుష్కలంగా లభిస్తుంది. కెల్ప్‌లో పాంతోతేనిక్ యాసిడ్, రిబోఫ్లావిన్ ఉంటాయి. ఇవి థైరాయిడ్ అసమతుల్యతతో సంబంధం ఉన్న ఆందోళన, డిప్రెషన్‌ను నిర్వహించడానికి తోడ్పడతాయి.

**చీజ్..** చీజ్ శరీరానికి..కాల్షియం, ఆరోగ్యకరమైన కొవ్వులను అందించడమే కాకుండా వీటిలో అయోడిన్ మెండుగా ఉంటుంది. చెడ్డార్, మోజారెల్లా చీజ్ బెస్ట్ ఆప్షన్స్. పాలలోనూ అయోడిన్ సమృద్ధిగా దొరుకుతుంది. ప్రతి 250 పాలలో దాదాపు 150 మైక్రోగ్రాముల అయోడిన్ ఉంటుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

**ట్యూనా..** ప్రతి 6-ఔన్సుల ట్యూనా 34 మైక్రోగ్రాముల అయోడిన్‌ను అందిస్తుంది. మీ డైట్‌లో ట్యూనా చేర్చుకుంటే.. థైరాయిడ్ పనితీరు మెరుగుపడుతుంది. ట్యూనా మోనోశాచురేటెడ్ ఫ్యాట్స్‌ను శరీరానికి అందిస్తుంది. రొయ్యలలోనూ అయోడిన్ సమృద్ధిగా లభిస్తుంది.

**గుడ్లు..** గుడ్లలో అయోడిన్ మెండుగా ఉంటుంది. ఒక పెద్ద గుడ్డులో 24 మైక్రోగ్రాములు అయోడిన్ ఉంటుంది. ఇది రోజువారి అవసరాలలో 16% సరఫరా చేస్తుంది.



**గమనిక:** ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.





**అయోడిన్ లోపం...**

థైరాయిడ్ గ్రంథి పనితీరులో అయోడిన్ కీలక పాత్ర పోషిస్తుంది. థైరాయిడ్ గ్రంథి మన ఆహారం నుంచి థైరాయిడ్‌ను గ్రహిస్తుంది, హార్మోన్లను ఉత్పత్తి చేయడానికి ఉపయోగిస్తుంది. పెద్దవారికి.. థైరాయిడ్ హార్మోన్ ఉత్పత్తిని సరిగ్గా నిర్వహించడానికి రోజుకు సుమారు 150 మైక్రోగ్రాముల అయోడిన్ అవసరం. అయోడిన్ లోపం, అధిక అయోడిన్ రెండూ థైరాయిడ్ పనితీరుకు అంతరాయం కలిగిస్తాయి. పనితీరును మెరుగుపరచుకోవడానికి.. అయోడిన్ రిచ్ ఫుడ్స్ తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## వర్షాకాలంలో ముఖం...

# జిడ్డుగా ఉందా

### ఈ ప్యాక్స్ వేయండి..



వర్షాకాలం వచ్చినప్పుడు చర్మ సమస్యలు కూడా వస్తాయి. అలాంటప్పుడు ఎలాంటి చిట్కాలు పాటించాలి. ఏం చేయాలో ఈ ఆర్టికల్‌లో తెలుసుకోండి.

వర్షాకాలమైనా, ఎండకాలమైనా స్కిన్ రొటీన్ చాలా ముఖ్యం. స్కిన్ ప్రాబ్లమ్స్‌కి మెయిన్ రీజన్ వెదర్ ఎఫెక్ట్ ఉంటుంది. ఆయిలీ స్కిన్ ఉన్నవారు చాలా సమస్యల్ని ఫేస్ చేయాల్సి ఉంటుంది. వర్షాకాలంలో మరింత ఇబ్బందిగా ఉంటుంది. జిడ్డుతో పాటు చర్మంలో తేమ ఎక్కువగా ఉండడం వల్ల అనేక సమస్యలు వస్తాయి. తేమ పెరగడం వల్ల చర్మ రంగు మారుతుంది. ఆ సమస్య తగ్గించు కునేందుకు కొన్ని ప్యాక్స్ ప్రయత్నిం చొచ్చు. దీని వల్ల మీ స్కిన్‌ని కాపాడుకోవచ్చు. అవేంటో తెలుసుకోండి.



**దోసకాయ..** (దోసకాయలో ఎన్నో గొప్ప గుణాలు ఉన్నాయి. చర్మ సమస్యల్ని దూరం చేయడంలో దోసకాయ రసం బాగా పనిచేస్తుంది. దీనిని అప్లై చేయడం వల్ల జిడ్డుతనం దూరమవుతుంది. దీనిని టోనర్‌లా కూడా చేసి వాడొచ్చు. మిక్సీలో, బ్లెండర్‌లో దోసకాయని వేసి గ్రైండ్ చేసి చర్మానికి అప్లై చేసి 15 నిమిషాల తర్వాత క్లీన్ చేయండి.



**ఓట్మీల్ ప్యాక్..** ఓట్స్ కూడా చర్మానికి చాలా మంచిది. ఇవి మంచి ఎక్స్‌ఫోలియేటర్‌గా పనిచేస్తాయి. చర్మ మృతకణాలను తొలగించి చర్మ సమస్యల్ని దూరం చేయడంలో ఓ్స బాగా పనిచేస్తాయి. అందుకోసం ఏం చేయాలంటే ఓ చిన్న గిన్నెలో ఆరెంజ్ పీల్ పౌడర్, ఎర్ర పప్పు పొడి, ఓట్స్ వేయండి. రోజ్ వాటర్ వేసి పేస్టులా చేయండి. ముఖంపై అప్లై చేసి ఆరిన తర్వాత క్లీన్ చేసుకోవాలి.

**పుదీనా..**

పుదీనా ఆకులు కూడా చర్మానికి చాలా మంచిది. కొన్ని పుదీనా ఆకుల్ని తీసుకుని దానిని పేస్టులా చేయాలి. అందులో ముల్తానీ మట్టి, తేనె, పెరుగు వేసి బాగా కలపాలి. దీనిని ముఖానికి అప్లై చేయాలి. ఆరిన తర్వాత క్లీన్ చేయాలి. దీని వల్ల స్కిన్ మెరుస్తుంది.


**నీమ్ ఫేస్ ప్యాక్..** వేపాకులో చర్మ సమస్యల్ని దూరం చేసే గుణాలు ఉన్నాయి. అనేక చర్మసమస్యలకి వేపాకుల్ని ఔషధంగా వాడొచ్చు. ఇందుకోసం ఏం చేయాలంటే ఓ చిన్న గిన్నెలో రెండు స్పూన్ల ముల్తానీ మట్టి, రెండు స్పూన్ల వేపాకుల రసం, రోజ్ వాటర్ వేయాలి. దీనిని బాగా కలిపి ఫేస్ ప్యాక్‌లా వేసుకోవాలి. 20 నిమిషాల తర్వాత కడగాలి. దీని వల్ల మొటిమలు, జిడ్డుతనం దూరమవుతుంది.

**గమనిక:** నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.



# తెలుగు జాతిని అవమానించిన తమిళ నటి

తమిళనాడు రాజకీయాల్లో ద్రావిడ సిద్ధాంతాల ప్రభావం గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ సిద్ధాంతం ప్రకారం బ్రాహ్మణులూ.. తమిళులు కాదని వాదన. అయితే ఈ వాదనలను విమర్శిస్తూ నటి కస్తూరి.. "రాజుల కాలంలో అంతఃపుర మహిళలకు సేవ చేసేందుకు వచ్చిన వారే తెలుగు వారు. 300 ఏళ్ల క్రితం ఒక రాజు వద్ద అంతఃపుర మహిళలకు సేవ చేసేందుకు వచ్చిన తెలుగు వారు ఇప్పుడు తమది తెలుగు జాతి అంటుంటే, మరి ఎప్పుడో ఇక్కడకు వచ్చిన బ్రాహ్మణులను తమిళులు కాదని చెప్పేందుకు మీరెవరంటూ" మాట్లాడారు. దీంతో ఈ వ్యాఖ్యలు చిచ్చురేపుతున్నాయి. అలాగే "ఆస్తులను లూటీ చేయవద్దని, ఇతరుల భార్యలపై మోజుపడొద్దని, ఒకరికంటే ఎక్కువ మంది భార్యలను చేసుకోవద్దని బ్రాహ్మణులు చెబుతుండటంతోనే తమిళనాడులో వారికి వ్యతిరేకంగా ప్రచారం జరుగుతోందని" కస్తూరి ఆరోపించారు. ఇక లేడీ సూపర్‌స్టార్ నయనతార, విఘ్నేశ్ శివన్ తల్లిదండ్రులైన అయినప్పుడు. ఈ దంపతులు సరోగసి పద్ధతిలో తల్లిదండ్రులైనట్లు వార్తలు చక్కర్లు కొట్టాయి. ఆ తరుణంలో నటి కస్తూరి చేసిన ట్వీట్ చర్చనీయాంశంగా మారింది. "భారతదేశంలో సరోగసి బ్యాన్ అయింది. భవిష్యత్తులో దీని గురించి ఎక్కువగా వినబోతున్నాం" అంటూ ఆమె ఓ ట్వీట్ చేసింది. దీనిని చూసిన నయనతార అభిమానులు కస్తూరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 'మీ పని మీరు చూసుకోండి' అని నెట్టింట ఏకిపారేస్తున్నారు. దీనిపై కూడా కస్తూరి స్పందించారు. "అర్హతగల న్యాయవాదిగా ఈ చట్టంపై మాట్లాడే హక్కు నాకుంది. నేను ఎవరినీ ఉద్దేశించి ఇలా మాట్లాడలేదు" అని ట్వీట్‌లో పేర్కొన్నారు. మెగాస్టార్ చిరంజీవి అంటే మీకు ఇష్టం లేదట కదా. ఓ సందర్భంలో మా కుటుంబ సభ్యులు చెప్పారు. ఇష్టం లేనప్పుడు 'గాడ్‌ఫాదర్' చిత్రంలో ఎందుకు యాక్ట్ చేశారు. ఆయనంటే ఇష్టం ఉంటే 'గాడ్ ఫాదర్' సక్సెస్ మీట్ ఫొటోలు షేర్ చేయండి' అంటూ ట్వీట్ ఓ నెటిజన్ చేసిన ట్వీట్‌కు ఆమె కౌంటర్ ఇచ్చారు. "మీరేం మాట్లాడుతున్నారు? ఈ పిచ్చిమాటలు ఎందుకు? చిరంజీవి అంటే ఇష్టపడని వారుండరు. అలాంటిది నా విషయంలో మీ తల్లిదండ్రులు అలా చెప్పడానికి కారణం ఏమిటో నాకు అర్థం కావడం లేదు" అని పేర్కొన్నారు.



# తగ్గేదెలే.. అదిరిన పుష్ప.2 ప్రమోషనల్ ప్లాన్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ కాంపౌండ్ నుంచి వస్తోన్న ఫ్రాంచైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ మూవీని 2024 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లేలా ప్రమోషనల్ ప్లాన్ గట్టిగానే చేశారన్న వార్త అభిమానుల్లో జోష్ నింపుతోంది. లేటెస్ట్ టాక్ ప్రకారం ఫస్ట్ ఈవెంట్‌ను బీహార్‌లోని పాట్నాలో నవంబర్ చివరలో ప్లాన్ చేశారట. ఆ తర్వాత హుబ్లీ, కోచి, చెన్నైలలో పలు మేజర్ ఈవెంట్స్‌ను ప్లాన్ చేశారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌ను ముంబైలో ఇదివరకెన్నడూ కనివినీ ఎరుగని రీతిలో భారీ జన సందోహం మధ్య నిర్వహించేందుకు రెడీ అవుతున్నారని ఫిలిం నగర్ సర్కిల్ సమాచారం. ప్రమోషన్స్ చివరి ఘట్టంలో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాల్లో ప్రీ రిలీజ్ ఈవెంట్‌తోపాటు పలు ప్రమోషనల్ ఈవెంట్స్ ప్లాన్ చేసినట్టు టాక్. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ఆల్బమ్ అందించిన రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సీక్వెల్‌కు కూడా పనిచేస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.





# త్వరలో ప్రేక్షకుల ముందుకు 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'

'కార్తికేయ 2' చిత్రంతో నేషనల్ రేంజ్ పాపులారిటీని సొంతం చేసుకున్న హీరో నిఖిల్ ప్రస్తుతం చేస్తున్న చిత్రం 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'తో అతి త్వరలో ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. 'స్వామి రారా, కేశవ' వంటి బ్లాక్ బస్టర్ చిత్రాల తర్వాత సుధీర్ వర్మ, నిఖిల్ కాంబోలో వస్తోన్న చిత్రం కావడంతో ఈ సినిమాపై భారీగా ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి. ఈ చిత్రంలో కన్నడ క్రేజీ హీరోయిన్ అయిన రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటించారు. మరో బ్యూటీ డాల్ దివ్యాంశ కౌశిక్ కీలక పాత్రలో నటించగా.. హర్ష చెముడు ఓ ముఖ్య పాత్రను పోషించారు. తాజాగా ఈ మూవీ గురించి హీరో నిఖిల్ మాట్లాడుతూ.. ఆసక్తికర విషయాలు షేర్ చేసుకున్నాడు. తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో నిఖిల్ మాట్లాడుతూ.. "ఈ సినిమా ప్రీమియర్ కి మంచి స్పందన వచ్చింది. 'స్వామిరారా'లో మిస్ అయినా ప్రేమకథను ఈ సినిమాలో చూపించాం. సినిమాలో ప్రతి పదినిమిషాలకు ఒక ట్విస్ట్ ఉంటుంది. సినిమా క్లైమాక్స్ ని ఎవరు ఊహించలేరు. మూవీ స్క్రీన్ ప్లే ప్రేక్షకులని కట్టి పడేస్తుంది. ఈ సినిమాని నేను ఎప్పుడు తీశానని చాలా మందికి సందేహం ఉంది. 'కార్తికేయ' సినిమా తర్వాత దీని తెరకెక్కించాలనుకున్నాం. 'స్పై' సినిమా కంటే ముందే రావాల్సిన సినిమా ఇది. ప్రస్తుతం చేస్తోన్న ఒక సినిమా మధ్యలో షెడ్యూల్ బ్రేక్ రావడంతో దీన్ని కంప్లీట్ చేశామంటూ" చెప్పుకొచ్చారు. నిఖిల్ నటిస్తోన్నప్రస్తుతం 'స్వయంభూ' సినిమాలో నటిస్తున్నాడు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం కోసం వియత్నాంలో కఠోర శిక్షణ తీసుకున్నారు నిఖిల్. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్‌కు చెందిన భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఈ ఎపిక్ ఒడిస్సీలో లెజెండరీ యోధుని పాత్రను పోషించడానికి ఆయుధాలు, మార్షల్ ఆర్ట్స్, గుర్రపు స్వారీలో శిక్షణ తీసుకున్నారు నిఖిల్. నమ్మశక్యం కాని యుద్ధ సన్నివేశాలతో కూడిన ఈ చిత్రంలో నిఖిల్ కొన్ని అద్భుతమైన స్టంట్స్ చేయనున్నారు.



# ఆ పార్టీలకు వెళితేనే బాలీవుడ్‌లో ఛాన్సులు వస్తాయ్ : రెజీనా

సినిమాల్లోకి వచ్చి దాదాపు 20 యేండ్లు కావొస్తుండగా బాలీవుడ్ ఎంట్రీ ఎందుకు ఆలస్యమైందని ఎదురైన ఓ ప్రశ్నకు రెజీనా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ డియాలోబాగా వైరల్ అవుతున్నాయి. 2019లో ఏక్ లడ్కీ కో దేఖాతో ఐసా లగా' మూవీతో హిందీ సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది రెజీనా. ఆ సమయంలో తనకు ఎదురైన ఘటనల గురించి ఇటీవల ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించింది. నార్త్ సినిమా పరిశ్రమకు, సౌత్ ఇండస్ట్రీకి మధ్య తేడాలను చెప్పుకొచ్చింది. సౌత్ నుంచి నార్త్‌కు వెళ్లి లాంగ్వేజ్ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ కారణంగా చాలామందికి సినిమా అవకాశాలు కోల్పోయారు. కానీ, బాలీవుడ్ నుంచి ఇక్కడకు వచ్చిన వాళ్లు ఎప్పుడూ ఆ ఇబ్బంది పడరు, ఇబ్బంది పెట్టరని పేర్కొంది. హిందీ సినిమాల్లో నటించాలని మనం నిర్ణయించుకున్నప్పుడు ముంబయిలోనే ఉండాలని, మీటింగ్స్ హాజరు కావాలని చెప్పారని.. ఈ విషయం తనకు నచ్చకపోయినా బాలీవుడ్‌లో అదే ముఖ్యమని అర్థమైందని తెలిపింది. ఈ నేపథ్యంలో ఆ మీటింగ్స్ ఏంటి, అవెలాంటి మీటింగ్స్, ఎవరెవరు వస్తారు, ఇంతకు ముందు ఎంతమంది వీటిల్లో పాల్గొన్నారనే చర్చ ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో నడుస్తున్నది. ప్రస్తుతం రెజీనా వ్యాఖ్యలు నెట్టింట బాగా వైరల్‌గా మారాయి. ఇదిలాఉండగా ప్రస్తుతం రెజీనా హిందీ, తెలుగులో రూపొందుతున్న జాట్ సినిమాతో పాటు తమిళంలో అజిత్ విదాముయార్చి'తో పాటు 'ఫ్లాష్‌బ్యాక్' అనే సినిమాల్లో నటిస్తుండగా 'సెక్షన్ 108' అనే ఓ హిందీ చిత్రం కూడా చేస్తోంది.



# నేను ఐశ్వర్య కొడుకును

## ఆధారాలు ధ్వంసం చేశారు

## వైరల్ అవుతున్న వీడియో

బాలీవుడ్ క్వీన్ ఐశ్వర్య రాయ్ ఈ మధ్య కాలంలో తరుచుగా వార్తల్లో నిలుస్తున్నారు. ఒక వైపు భర్త అభిషేక్ బచ్చన్‌తో విడాకులు అంటూ రూమర్స్ చక్కర్లు కొడుతుండగా మరోవైపు ఐశ్వర్య ఫ్యామిలీ ఫంక్షన్‌లో అభిషేక్ కనిపించలేదంటూ ఎదో ఒక వార్త ఐశ్వర్యని వార్తల్లో నిలిచేలా చేస్తోంది. ఇక ఐశ్వర్య కూతరు ఆరాధ్య, మామ అమితాబ్ బచ్చన్‌కి సంబంధించిన ఎదో ఒక వార్తలో ఈ విశ్వసుందరి ప్రస్తావన వస్తుంది. ఈ నేపథ్యంలోనే తాను ఐశ్వర్య కొడుకును అంటూ వైజాగ్‌కి చెందిన ఓ వ్యక్తి వీడియో చేయడంతో వైరల్ అవుతోంది. ఇంతకీ ఆ వ్యక్తి ఎవరు, ఇంతకీ ఏమైందంటే. ఒకవైపు ఐశ్వర్య-అభిషేక్ విడాకులు తీసుకుంటు న్నారనే వార్తలు అభిమానుల్లో ప్రకంపనలు సృష్టిస్తుంటే.. ఓ వైరల్ వీడియో ఈ వార్తలకు మరింత ఆజ్యం పోసినట్లైంది. వైజాగ్‌కి చెందిన సంగీత్ కుమార్ తాను ఐశ్వర్య కుమారుడినని, ఆమె పెళ్లి కాకముందే నేను ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్" ద్వారా జన్మించానని చెబుతున్నాడు. తాను లండన్‌లో పుట్టానని, మొదట ఐశ్వర్య పేరెంట్స్ నన్ను పెంచారు, తర్వాత తనని వైజాగ్‌లో వేరే వాళ్లకు అప్పగించినట్లు చెప్పుకున్నాడు. ఇక తాను ఐశ్వర్యకు పుట్టినట్లు సాక్ష్యాలు లేకుండా ఆధారాలను ధ్వంసం చేశారని చెప్పుకొచ్చాడు. దీంతో పోలీసులు ఆ వ్యక్తిని విచారరించగా మతిస్థిమితం లేని వాడిగా తెలిసింది. అయితే ఈ వీడియో గతంలోదైనా ఐశ్వర్య-అభిషేక్ విడాకుల వార్తల నేపథ్యంలో మరోసారి వైరల్ అయ్యింది.

# అక్కినేని కుటుంబాలో జోరుగా పెళ్లి పనులు

హైదరాబాద్‌లో నాగచైతన్య, హీరోయిన్ శోభిత ధూళిపాలి పెళ్లి అక్కినేని కుటుంబంలో పెళ్లి బాజాలు మోగే సమయం ఆసన్నమైంది. ఇటీవల అక్కినేని నాగచైతన్య, హీరోయిన్ శోభిత ధూళిపాళల నిశ్చితార్థం గ్రాండ్‌గా జరిగిన విషయం తెలిసిందే. శోభిత ఇంట్లో గోధుమరాయి పసుపు దంచడంతో పెళ్లి పనులు ప్రారంభమయ్యాయి. పెళ్లి డేట్ కూడా ఫిక్స్ కావడంతో ఇరు కుటుంబాలలో పెళ్లి పనులు జోరుగా సాగుతున్నాయి. మరోవైపు ఈ పెళ్లిని రాజస్థాన్‌లో నిర్వహిస్తారని భావించిన వేదిక ఛేంజ్ అయ్యింది. హైదరాబాద్‌లోనే వీరిరువురి పెళ్లి జరగనుంది. వేదికను ముస్తాబు చేసే పనులు కూడా స్టార్ట్ అయ్యింది. ఇంతకీ ఆ వేదిక ఎక్కడంటే.. నాగచైతన్య-శోభితాల పెళ్లి డిసెంబర్ 4న గ్రాండ్‌గా జరగనున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని అఫీషియల్‌గా చెప్పకపోయినా దాదాపు ఇదే తేదీన ఖరారు అయినట్లు పక్కా సమాచారం.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com